నవతెలంగాణ
మహబూబ్‌నగర్
గురువారం | జనవరి 25, 2024 | www.navatelangana.com

తిరుమలనాథ స్వామి బ్రహ్మోత్సవాలలోఎమ్మెల్యే హాజరు

నవతెలంగాణ- బాలానగర్



మండలంలోని పెద్ద రెవల్లి గ్రామంలో గుట్టపై శ్రీ తిరుమలనాథ స్వామివెలిశారు. శ్రీ తిరుమ లనాథ స్వామి బ్రహ్మో త్సవాలు పురస్కరి ంచుకొని బుధ వారం ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ సాధు వెంకట్‌రెడ్డి దంపతుల ఆధ్వ ర్యంలో కళ్యాణోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో జడ్చర్ల ఎమ్మెల్యే జనం పల్లి అనిరుద్ రెడ్డి, కే వెంకట్ రెడ్డి దత్తాత్రేయ ,వెంకట్ నాయక్ యాదయ్య గౌడ్, గ్రామ సర్పంచ్ లింగారెడ్డి, జడ్చర్ల బాగ్ని శివకుమార్ పాల్గొన్నారు.

సీఎంని కలిసిన బాలానగర్ నివాసి

నవతెలంగాణ - బాలానగర్



ఇటీవల విదేశాల వెళ్లిన రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి దావోస్ పర్యటన ముగించుకొని తెలంగాణాకు విచ్చేసినటువంటి తెలంగాణా ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా నివాసములో బుధవారం కలిశారు. నందమూనీ దత్తాత్రేయ ముదిరాజ్.. టీపీసీ సీ ప్రతినిధి స్టేట్ కోఆర్డినేటర్ మహబూబ్నగర్ జిల్లా బాలానగర్ మండలానికి చెందిన నందమూరి దత్తాత్రేయ రాష్ట్ర ముఖ్య మంత్రిని కలవడం జరిగినట్లు తెలిపారు.

కానరాని మామిడి పూత

- అలస్యంగా చలి రావడం వల్లే మామిడికి నష్టం
- ఉద్యానవనాలపై దృష్టి సారించని అధికారులు
- కౌలు రైతులకు మొదలైన కష్టాలు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఉద్యానవన తోటల్లో మామిడి సాగు ముఖ్యమైనది.ముఖ్యంగా కొల్లాపూర్ బేనిషాన్ ప్రపంచ దేశాలలో మంచి ఆదరణ ఉంది. ఉద్యానవన తోటల్లో అత్యధిక మంది రైతులు కౌలుకు చెందినవారే. గ్రామీణ ప్రాంతాలల్లో ఉండే ఉద్యానవనాలను 5-6 సంవత్సరాలకు ఒకసారి లీజుకు తీసుకుంటారు. ఐదు సంవత్సరాలలో ఏ ఒక్కసారి మామిడి దిగుబడి రాక పోయినా కౌలు రైతుకు కోలుకునే పరిస్థితులు కనబడు తున్నాయి. ప్రస్తుతం మామిడి తోటల్లో పూత నల్లగా మారడం, పూత రాలిపోవడం,పూతకు బూడిద తెగులు చుట్టుముడుతున్నాయి.రాత్రి ఉష్ణోగ్రతలు కొంత మేరకు పడిపోవడం ద్వారా తేనె మంచి ప్రభావం మరియు ,నల్ల తామర ఉధృతి మనకు తోటల్లో కనిపిస్తుంది. ముఖ్యంగా నెల రోజులపాటు పూత వస్తున్న దశలో మంచు కురవడం వల్ల పూత రాలిపోయింది. తెగులు నివారణ కోసం థయోమిథాగ్జెమ్ 150 గ్రాములు హెక్సాకొనోజోల్ లీటరు ఒక ట్రాక్టర్ డ్రమ్ అనగా 500 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని వ్యవసాయ అధికారులు తెలిపారు.పూత నల్లగా మారడం, బూడిద తెగులు గమనించడం ,తామర



పురుగులు ఉధృతి కొంచెం అధికంగా ఉన్నప్పుడు పిప్రోనిల్ 40 శాతం ఈ మిడా క్లోపిడ్40 శాతం 150 గ్రాములు ం తుబికోనజల్ లేదా 250 గ్రాములు ఒక ట్రాక్టర్ డ్రమ్ అనగా 500 నీటిలో నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి. పూత నల్లగా మారడం,బూడిద తెగులు,నల్ల తామరలు ఉధృతి బాగా అధికంగా గమనించినట్లయితే 150 గ్రా ం హెక్సాకోనోజోల్ 1లీటరు లేదా నెటివో 250 గ్రాములు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి.

కౌలు రైతులకు అందరి సహకారం

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో లక్ష15, వేల ఎకరాలలో మామిడి తోటలున్నాయి. 25 వేల ఎకరాలు ఐదు సంవత్సరాలలోపు వయసు ఉంటే మిగతావి 10 సంవత్సరాల పైబడిన తోటలున్నాయి. మామిడి తోటల మీద ఆధారపడి పదివేల మంది కౌలు రైతులు జీవనం సాగిస్తున్నారు. ఏడాది చలి అధికంగా రావడంతో ఆశించిన స్థాయిలో పూత రాలేదు. సగం మామిడి తోటలు పూత రాకుండానే ఆగిపోయాయి. 10శాతమైనా పూత రాకుంటే కౌలు ఎలా చెల్లించాలో అర్థం కావడం లేదని కౌలు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఉద్యానవన రైతులను ఆదుకోవడానికి ఒక వ్యవసాయ విధానాన్ని ప్రవేశపెట్టాలని రైతు సంఘాలు కోరుతున్నారు.

పూత లేదు ఖాతా లేదు

నేను 50 ఏండ్లుగా మామిడి తోటలను కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నాను. పూత ఆలస్యంగా రావడం ఇదే మొదటిసారి. తోటలకు తేమ శాతం అధికంగా ఉంటేనే పూత వస్తుందని అధికారులు చెబుతున్నారు. వాతావరణం అనుకూలించక పూత రాలేదు. రైతులకు మాత్రం కౌలు చెల్లించడంలో ఎటువంటి రాజీ ఉండదు. ప్రభుత్వం స్పందించి కౌలు రైతులను ఆదుకోవాలి.

కౌలు రైతు లక్ష్మయ్య,
మహాదేవుని పేట బల్మూరు మండలం

కొల్లాపూర్ మామిడి కండం తరాలకు ఖ్యాతి ఊహించింది. ఈ ప్రాంత బెనిషాన్ అతి రుచికరంగా నాణ్యవంతంగా ఉంటుంది. ఈ ఏడాది వాతావరణంలో వచ్చిన మార్పుల వల్ల పూత ఆగిపోయింది. ప్రభుత్వపరంగా నాణ్యమైన పంట సాగు విషయంలో ఎటువంటి చర్యలు తీసుకోలేదనే విమర్శలున్నాయి. మామిడి సాగులో ఎక్కువ మంది రైతులు కౌలు తీసుకొని సాగు చేస్తున్నారు. ఏడాది పూత రాకపోవడంతో కౌలు రైతులు నిలువునా మునిగే అవకాశాలున్నాయి.కొల్లాపూర్ మామిడి రైతులను ఆదుకోవాలని రైతు సంఘాలు కోరుతున్నారు.

తేమశాతం చలి ఎగ్రగడం వల్లే పూత రా లేదు

నవంబర్ చివర్లో రావలసిన పూత జనవరి సగభాగం దాటిన ఆశించిన స్థాయిలో పూత రాలేదు. ముఖ్యంగా గాలిలో తేమ తగ్గితేనే పూత వస్తుంది. నవంబర్ చివర్లోనే తేమ తగ్గాల్సి ఉంది. ఏడాది ప్రకృతి సహకరిం చక పోవడం వల్ల చలి ఆలస్యంగా తీవ్రత అయింది. చలి ఆలస్యంగా రా తీవ్రం కావడం వల్ల మామిడి పూత విచ్చుకోలేదు. పూత సమయంలో పిచికారి చేస్తే పూతరాలి దిగుబడి మరింత తగ్గుతుంది.

చంద్రశేఖర రావు,
ఉద్యానవన శాఖ జిల్లా అధికారి నాగర్ కర్నూల

కృష్ణయ్య, అనుచరులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలి

- డీబీఎస్‌యూ,కేవీపీఎస్,సీఐటీయూ



రాజాపూర్ : దళితుల స్మశాన వాటికను ధ్వంసం చేసిన కృష్ణయ్య పై ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేయాలని దళిత గిరిజన,స్మశానవాటిక పోరాట సంఘం నాయకుడు ఆనంద్ ,కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం కురుమయ్య, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దీపుల నాయక్ అన్నారు. డీబీఎస్‌యూ,కేవీపీఎస్,సీఐటీయూ ఆధ్వర్యంలోరాజాపూర్ ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజాపూర్ మండలం దొండ్లపల్లి గ్రామ శివారు, ఇప్పటూరు శివారులో నదీ నాలా భూమిలో దళితులు మూడు తరాలుగా బొందలు పెడుతున్నారు. అట్టి భూమిని రాజాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణయ్య, స్మశాన వాటిక ధ్వంసం చేశారు. ఈ ఘటనపై నెల రోజుల క్రితం దళితులు రాజాపూర్ పీఎస్ లో ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేయలేదన్నారు. కానీ దళితులపైనే కౌంటర్ కేసు నమోదు చేశారు. నవాబ్‌పేట ఎమ్మార్వో ఆఫీస్ వాళ్లు దళితులు బొందలు పెట్టిన భూమి నదీనాల భూమి అంటే, రాజాపూర్ ఎమ్మార్వో ఆఫీస్ వాళ్లు, పట్టా భూమి అని కాంగ్రెస్ మండల అధ్యక్షుడికి పట్టా ఇస్తారని వాళ్ళు ప్రశ్నించారు. కావున జిల్లా రెవెన్యూ ఏడీ అధికారి ఇట్టి భూమిని సర్వే చేయించాలని వారు డిమాండ్ చేశారు. ఘటన జరిగి దాదాపు రెండు నెలలు కావస్తున్న ఆర్డీవో డీఎస్పీ ఆ గ్రామాన్ని సందర్శించకపోవడం బాధాకరమన్నారు.ఇప్పటికైనా దళితుల స్మశాన వాటికను ధ్వంసం చేసిన కృష్ణయ్య పై ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేయాలన్నారు.లేకుంటే దళిత సంఘాలు కలుపుకొని జిల్లా కేంద్రంలో రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యాదయ్య,గోపాల్,చెంద్రయ్య,ఈశ్వరయ్య, బుద్ధయ్య తదితరులు పాల్గొన్నారు

చెంచుల జీవనోపాధి భవనానికి స్థల పరిశీలన



హన్వాడ : మండల పరిధిలోని దా చకపల్లి గ్రామంలో గుడిమల్కాపూర్ గ్రామాలలో చెంచుల జీవనోపాధి కోసం బుధవారం తహసిల్దార్ కిస్తే నాయక్ జిల్లా సంక్షేమ అధికారి నాయక్ స్థల పరిశీలన చేశారు. దాచేపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 41లో 8 గంటల భూమి గుడిమల్కాపూర్ గ్రామంలో సర్వేనెంబర్ 39 లో 20 గుంటల భూమిని జీవనోపాదుల కమ్యూనిటీ హాల్ను నిర్మించేందుకు స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెంచుల జీవన విధానాన్ని మార్చేందుకు వారు చేస్తున్న జీవన ఉపాధి కోసం కమ్యూనిటీ భవనాన్ని నిర్మించేందుకు స్థల పరిశీలన చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాలకృష్ణ రెడ్డి, ఉపసర్పంచ్ మధుసూదన్, రెవెన్యూ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

భూస్థాపితం అయ్యే పార్టీ బీఆర్ఎస్ పార్టీ

- కాంగ్రెస్ సిడబ్ల్యుసి సభ్యులు వంశీచందర్ రెడ్డి



మహబూబ్ నగర్ : బీఆర్ఎస్ పార్టీ పార్లమెంటు ఎన్నికల కంటే ముందే భూస్థాపితం అవుతుందని కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు వంశీ చందర్ రెడ్డి అన్నారు.. బుధవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని జెజెఆర్ ఫంక్షన్ హాలులో జరిగిన మహబూబ్ నగర్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కేసిఆర్ , కేటిఆర్ , హరీష్ రావు, కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్ రెడ్డి గుర్తు పెట్టుకోవాలి బిఆర్ఎస్ పార్టీ అనేది తెలంగాణ రాష్ట్రం తో పేగు బంధం తెగిపోయింది అని తెలంగాణ సెంటిమెంట్ తో పది సంవత్సరాలుగా అధికారం అనుభవించి, అత్యాశకు పోయి తెలంగాణ రాష్ట్ర ప్రజలతో సంబంధాలు తెంచుకుని, మరోసారి ప్రజలను మోసం చేయడానికి ముసలి కన్నీరు కారుస్తున్నారని ఆయన మండిపడ్డారు. అందుకే బీఆర్ఎస్‌ని తెలంగాణ రాష్ట్రంలో బొందపెట్టేందుకే ప్రజలు కాంగ్రెస్ పార్టీ కి అధికారం ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. కాలేశ్వరం పేరుతో కమీషన్ కు కక్కుర్తి పడి తెలంగాణ రాష్ట్ర ప్రజల డబ్బు ను గంగలో కలిపారు అని ఆయన మండిపడ్డారు. హైదరాబాద్ లో ఇక్కడ మహబూబ్ నగర్ లో దోపిడి దొంగలు పడి ఉత్తి చేతులతో పాలమూరు కు వచ్చిన ఇద్దరు అన్నదమ్ములు నేడు వేలకోట్ల రూపాయలను ఆస్తులు గా మలుచుకున్న దుర్మార్గులు బిఆర్ఎస్ నాయకులు అని ఆయన ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడుతుంది, ప్రజల పక్షాన నిలబడి ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని, కాంగ్రెస్ పార్టీ నీతిని, నిజాయితీ ని చూసి ప్రజలు బ్రహ్మరథం పట్టారని, 39 మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలలో 30 మంది కాంగ్రెస్ పార్టీ లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. పది సంవత్సరాల పాలనలో ఎంతమంది కి డబుల్ బెడ్రూం ఇల్లు పేరుతో మోసం చేసారు అని ఆయన అన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు లక్షల సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్ల ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని, ఎంతో నిబద్ధతతో కూడిన పరిపాలన కు కాంగ్రెస్ కట్టుబడి ఉందని ఆయన చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడి పది సంవత్సరాల తర్వాత అభివృద్ధి ఇప్పుడే ప్రారంభమైందని తెలిపారు. దావోస్ పర్యటనలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ రేవంత్ రెడ్డి,రాష్ట్ర మంత్రి శ్రీ శ్రీధర్ బాబు తో కలిసి తెచ్చిన పెట్టుబడులు అక్షరాల 40 వేల కోట్లు, కేటిఆర్ తెచ్చిన పెట్టుబడులు ఎన్ని అని ఆయన ప్రశ్నించారు. పది సంవత్సరాల పాలనలో పాఠశాల లో కళాశాలలో ఆడ కూతుళ్ళకు టాయిలెట్ల కూడా ఏర్పాటు చేయలేదు అని ఆయన మండిపడ్డారు. కార్యక్రమంలో శ్రీ చల్లా వంశీచందర్ రెడ్డి , దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, షాద్ నగర్ ఎమ్మెల్యే శ్రీ ఈర్లపల్లి శంకర్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, ఒబేదుల్లా కొత్వాల్, వినోద్ కుమార్, సంజీవ్ ముదిరాజ్,గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, శ్రీమతి వసంత, రాథోడ్ శేఖర్ నాయక్ , శ్రీ బెక్కరి మధుసూదన్ రెడ్డి , బెక్కరి అనిత,ఎస్ పి వెంకటేష్,మారెపల్లి సురేందర్ రెడ్డి , సత్తూర్ చంద్రకుమార్ గౌడ్,సిరాజ్ ఖాద్రీ , రాజేందర్ రెడ్డి, సిజె బెనహర్ , హనీఫ్, లింగం నాయక్, తులసి రాం నాయక్, పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలి : ఎమ్మెల్యే



నవతెలంగాణ - మహబూబ్ నగర్

ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని ఆయన ప్రధాన ఆచార్యుని, సిబ్బందిని కోరారు. మహబూబ్ నగర్ ను ఎడ్యుకేషనల్ హబ్ గా మార్చుకుని సువర్ణాధ్యాయం లిఖిద్దామని ,మహబూబ్ నగర్ ను ఎడ్యుకేషనల్ హబ్ గాను, స్కిల్ డెవలప్మెంట్ హబ్ గా మార్చడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ పట్టణం లోని ప్రభుత్వ మోడల్ బేసిక్ ఉన్నత పాఠశాలలో రిపేర్ లో జరిగిన లోపాల వలన సీలింగ్ పెచ్చులు ఊడిపోవడంతో పాఠశాలను ఆయన బుధవారం సందర్శించారు. ఒకవేళ విద్యార్థులు ఆసమయంలో తరగతి గదిలో ఉండి ఉంటే పెను ప్రమాదం సంభవించేదని తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగుజాగ్రత్త తీసుకోవాలని ఆయన మున్సిపల్ కమిషనర్ ప్రదీప్



కుమార్,డీఈఓ రవీందర్‌కి సూచించారు. పాఠశాల ప్రధా నోపాధ్యాయుడు అబ్దుల్ బాసిత్‌ని, మున్సిపల్ ఇంజనీర్ బస్వరాజ్‌ని ,డీఇ బెంజిమెన్‌ని అడిగి వివరాలు తెలుసు కున్నారు.అనంతరం ప్రతి తరగతి గదిని క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థుల తో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వంట గది లేకపోవడం వల్ల వర్షా కాలంలో ఇబ్బంది జరుగుతుంది అని ఎమ్మెల్యే దృష్టికి రావడం తో వెంటనే షెడ్ తయారీకి ఖర్చు ఎస్టిమేట్ ఇవ్వ మని డీఈఓని ఆదేశించారు.ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని ఆయన ప్రధాన ఆచార్యుని మరియు సిబ్బం దిని కోరారు. మహబూబ్ నగర్ ను ఎడ్యుకేషనల్ హబ్‌గాను, స్కిల్ డెవలప్మెంట్ హబ్ గా మార్చడమే తన లక్ష్యం అని ఆయన స్పష్టం చేశారు. గత సంవత్సరం పదవతరగతి లో వచ్చిన ఫలితాలపై సంతృప్తి లేదని, ఈ సంవత్సరం 100 శాతం ఫలితాలు సాధించేందుకు అవసరమైన స్పెషల్ తరగతులు నిర్వహించాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన ఆదేశించారు.ఎంతోమందికి విద్యా దానం ద్వారా భవిష్యత్తును ప్రసాదించిన ఈ విద్యాల యాన్ని బాగుచేసి భవిష్యత్తు తరాలకు అందిద్దాం అని ఆయన పిలుపునిచ్చారు.నా వంతుగా ఐదు లక్షల రూపా యల విరాళం అందజేస్తా అని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం పాఠశాల సిబ్బంది ఎమ్మెల్యే గారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి ప్రదీప్ కుమార్, మున్సిపల్ ఇంజనీర్స్ బస్వరాజు, , బెంజిమన్, పాఠశాల సిబ్బంది శ్రీనివాసులు, వెంకట్ రెడ్డి, సాయిబాబా, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జీ సి జె బెనహర్ తదితరులు పాల్గొన్నారు.

కనీసం మద్దతు ధర కోసం పల్లి రైతుల ధర్నా





నవ తెలంగాణ- జడ్చర్ల టౌన్

కనీస మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బుధవారం బాదేపల్లి మార్కెట్ యార్డు కార్యాలయం ముందు యార్డుకు తీసుకువచ్చిన పల్లి రైతులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు.కాయ కష్టం చేసి పండించిన పంటను విక్రయించేందుకు 60 కిలో మీటర్ల దూరం నుంచి వస్తే అధిక మొత్తంలో వచ్చిన పల్లి ని చుసిన వ్యాపారస్తులు తక్కువ ధరకే టెండర్లు వేయడంతో అన్నదాతలు ఆగ్రహించి ఆందోళనకు దిగారు. బుధవారం బాదేపల్లి మార్కెట్ యార్డ్ కు 5089 క్వింటాల్ల వేరు శనగ విక్రయానికి వచ్చాయి. మధ్యాహ్నం టెండర్ల ప్రకీయ ముగిసాకా ధరలను రైతులకు చెప్పడంతో రైతులు అగ్రహంతో ఆందోళకు దిగారు. ఎక్కువ శాతం ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దత్తు ధర కంటే తక్కువ ధర నిర్ణయించడం ఏంటంటూ వ్యాపారస్తులపై ఆగ్రహం తో మార్కెట్ యార్డులో వున్న ఏలెక్ట్రానిక్ కాంటలను ధ్వంసం చేసారు. ఇదే మార్కెట్ యార్డులో సంక్రాతి పండుగకు ముందు వేరు శనగ క్వింటల్ కు 14 వేల రూపాయలు పలికిందని అక్కడికి వచ్చిన రైతులు తెలిపారు.

అధిక ధరలు వస్తున్నందున కోస్గి, కొడంగల్ తదితర ప్రాంతాల నుంచి బుధవారం అధిక మొత్తం లో రైతులు ఆశతో వేరు శనగ పంటలను విక్రయించేందుకు తీసుకు వచ్చారు. తీరా ఇక్కడకు వచ్చిన తర్వాత వ్యాపారస్తులంతా ఏకమై రైతులను మోసం చేసేందుకే తక్కువ ధరలకు టెండర్లు వేశారని, వారికీ సహకరిస్తూ అధికారులు తక్కువ ధరలను ఎలా నిర్ణయిస్తారని ఆందోళన చేపట్టిన రైతులు అధికా రులను ప్రశ్నింశారు.కనీస మద్దత్తు ధర కూడా ఇవ్వకుండా కేవలం 4169 రూపాయలకు ధర నిర్ణయించడం పై ధర్నా నిర్వహించారు. సాయంత్రం 6 గంటల వరకు ధర్నా నిరహిస్తూనే ఉండటంతో అధికారులు వ్యాపారస్తులతో మరియు రైతులతో చర్చలు నిర్వహించారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం...

నవతెలంగాణ - రాజాపూర్



రాజాపూర్ మండలంలోని ఫల్గుగుట్ట తండా గ్రామ పంచాయతీలోని సీత్య నాయక్ తండాలో చాంధీ(50) అనా రోగ్యంతో మరణించారు. మృతికి బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభి మన్యు రెడ్డి సంతాపం తెలిపారు. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ. 5వేల ఆర్థిక సహా యన్ని యువసేన సభ్యుల ద్వారా అంది ంచారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రఘునందన్, సర్పంచ్ కవిత రాంగోపాల్, నాన్ చెరువు తండా సర్పంచ్ గోరి రవినాయక్, శ్రీను, బాలు, పాండు, రవి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్కిల్ డెవలప్మెంట్ కళాశాల అప్ గ్రేడ్ చేసుకొందాం: ఎమ్మెల్యే

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

స్కిల్ డెవలప్మెంట్ కళాశాల ను అప్ గ్రేడ్ చేసుకుందాం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ మరియు జూనియర్ కాలేజ్ వోకేషనల్ (గర్ల్స్) కళాశాలలో కమర్షియల్ గార్మెంట్ టెక్నాలజీ ల్యాబ్ ను ప్రారంభించి మాట్లాడుతూ.. మైనారిటీ విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, ఈ కళాశాల లో అండర్ గ్రాడ్యుయేట్ గా అప్ గ్రేడ్ చేసుకుందాం అని, విద్యార్థులకు అవసరమైన మేర స్కల్ డెవలప్మెంట్ కోసం సహకారం అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం ఆయన విద్యార్థులచే ఏర్పాటు చేసిన ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సుకు సంబంధించిన డిజైన్ లను వీక్షించారు. వాటిని తయారు చేసిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అయోష మస్రత్ ఖానం, శ్రీదేవి పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
వనపర్తి
గురువారం | జనవరి 25, 2024 | www.navatelangana.com

ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మెను .. జయప్రదం చేయండి : సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి



వనపర్తి : కేంద్రంలోని బీజేపీ కార్పొరేట్ మతతత్వ విధానాలను ప్రతిఘటిస్తూ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ ఉద్యోగ సంఘాల ఫెడరేషన్, సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ బంధును విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ బుధవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు ఉమ్మడిగా ఇంటింటి క్యాంపెను జయ ప్రదం చేయాలన్నారు. జనవరి 26న జిల్లా కేంద్రంలో సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు ట్రాక్టర్స్ ఆటో, సైకిల్ మో టార్స్ ర్యాలీ జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలియ జేస్తుందన్నారు. ప్రజా సంఘాల కార్యకర్తలు, రైతులు, వ్యవసాయ కార్మికులు, అసంఘటితరంగా కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

విద్యార్థికి ప్రశంసాపత్రం అందజేత



వనపర్తి : 51వ రాజ్య స్తార్య బాల్ వైజ్ఞానిక ప్రదర్శనకి రాష్ట్రస్థాయిలో ఎంపికైన మదర్స్ లాప్ హై స్కూల్‌కు చెందిన విద్యార్థి మహమ్మద్ ఇమ దుద్దీన్ కు వనపర్తి జిల్లా అడిషనల్ కలెక్టర్ సంచిత్ గాంగ్వార్ జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రశంసాపత్రాన్ని బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మదర్స్ లాప్ హై స్కూల్ ప్రిన్సిపల్ అబ్దుల్ ముభీన్. గైడ్ టీచర్ ఫిర్దౌస్ హుస్సేన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మదర్స్ లాప్ హై స్కూల్ ప్రిన్సిపాల్ అబ్దుల్ ముభీన్ మాట్లాడుతూ "సైన్స్ ఫెయిర్" లలో విద్యార్థులు చురుకుగా పాల్గొనడం ద్వారా వారికి భవిష్యత్ సైంటిస్టులు కావాలనే ఆలోచన ధోరణి వారిలో కలుగుతుంది అని విద్యార్థులకు క్రమ శిక్షణతో పాటు నైతిక విలువలతో కూడిన అత్యుత్తమ విద్యను అందించడమే తమ ధ్యేయం అని అన్నారు.

అప్రకటిత విద్యుత్ కోతలతో.. అంధకారంలో ఆరవ వార్డు



వనపర్తి : వనపర్తి జిల్లా కేంద్రంలో అప్రకటితంగా విద్యుత్ కోతలు విధించడంతో ఆరో వార్డు పరిధిలోని గాయత్రి నగర్ తిరుమల కాలనీ, మెట్టుపల్లి వంటి ప్రాంతాల్లో మంగళవారం రాత్రి అంధకారం ఏర్పడిందని కాంగ్రెస్ నాయకులు, సమస్యల సాధన కమిటీ సభ్యులు నందిమల్ల చంద్రమౌళి విద్యుత్ శాఖ జిల్లా సూపరింటెంట్ ఆఫ్ ఇంజనీర్ కార్యాలయంలో ఎస్ఈ ని కలిసి విన్నవించారు. మంగళవారం సాయంత్రం 6:30 గంటల నుంచి మధ్య రాత్రి వరకు, ఉదయం 6 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ కోతలు విధించారని గుర్తు చేశారు. కరెంటు పోవడం వల్ల ఎగ్జామ్స్ టైం కాబట్టి పిల్లలకు చాలా ఇబ్బంది అవుతుందన్నారు. అదేవిధంగా పీర్లగుట్ట గాయత్రి కాలనీ మెట్టుపల్లి అనేది ఒక స్లమ్ ఏరియా కాబట్టి కరెంటు లేకపోవడం వల్ల విష పురుగులు ఇళ్లల్లోకి వచ్చే ప్రమాదం ఉందని వారికి తెలిపామన్నారు. అదేవిధంగా మెట్టుపల్లి ప్రాంతంలో విద్యుత్ స్తంభాలు వేసి కరెంటు వైర్లు మరిచారని, గాయత్రి కాలనీ విపరీతంగా పెరిగిపోతుందని అందుకు తగ్గట్లు స్తంభాలు లేవని, అక్కడ ఒక ట్రాన్స్ఫార్మర్ అదే విధంగా విద్యుత్ స్తంభాలు కావాలని ఏస్ ఈ కి విన్నవించారు. ఆరవ వార్డుకు వచ్చే కరెంటు లైన్ చాలా పురాతనమైనదని, అతి పెద్ద లైను అప్పయిపల్లి, నర్సింగాయపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ మీదుగా పాత బజారు, హరిజనవాడ, రాయగడ్డ, గాంధీ చౌక్, ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్, పానగల్ రోడ్డు, మెట్టుపల్లి వరకు విస్తరించి ఉందని, అది పురాతనమైనది కావడంతో ఎండాకాలం పూట ఎక్కడ చిన్నగా బ్రేక్ డౌన్ అయిన కూడా రోజుకు నాలుగైదు సార్లు కరెంటు తీస్తారని గుర్తు చేశారు. మార్చి, ఏప్రిల్ వరకు పిల్లలకు ఎగ్జామ్స్ టైం కాబట్టి అ పురాతన లైన్ నుంచి మమ్మల్ని ఆర్డిఓ ఆఫీస్ దగ్గర కొత్తగా ఏర్పాటు చేస్తున్న సబ్ స్టేషన్కు కలెక్షన్ ఇవ్వాలని ఏస్ ఈ ని కోరినట్లు వారు తెలిపారు. అనంతరం వనపర్తి పట్టణ ఏఈని కలిసి వినపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా వై కాంగ్రెస్ కమిటీ మీడియా సెల్ చైర్మన్, దాస్ నాయక్, షేక్ షావలి, బాలే సహా అహమ్మద్, నవీన్, వెంకటేష్, శివ, బబ్బి, చందు, చైతు, రమేష్, నందిమల్ల నిఖిల్, చంద్ర పాల్గొన్నారు.

మతసామర్యానికి ప్రతీక ఉర్సు

– కె. నాగరాజు గౌడ్



ఆత్మకూరు : మతసామర్యానికి ప్రతీక ఉర్సు అని టీపీసీసీ అధికార ప్రతినిధి, పీసీసీ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ అన్నారు. బుధవారం అమరచింత మండలంలోని మస్తీపురం గ్రామ శివారు లోని దర్గా ఉర్సు, గంధం ఉత్సవాల్లో టీపీసీసీ అధికార ప్రతినిధి, పీసీసీ చైర్మన్ పాల్గొని ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ..హిందూ , ముస్లింలు ఐక్యంగా నిర్వహి ంచు కునే ఉత్సవం, మతసా మరస్యానికి ప్రతీక ఉర్సుగా పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆయూబ్ ఖాన్, ఆత్మకూరు మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లా , కాంగ్రెస్ నాయకులు కురుమన్న, మునిస్వామి, పిన్నించర్ల మల్లేష్, గడ్డం శ్రీకాంత్, నరేష్, వంశి, మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలి



వీపనగండ్ల : గ్రామాలలో తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో కథలప్ప అన్నారు. మండల కేంద్రంలోని కార్యాలయంలో మిషన్ భగీరథ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో కథలప్ప మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా లేకుండా పంచాయతీ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు చర్యలు చేపట్టాలని కోరారు, పెండింగ్లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో, ఎంపీఓ శ్రీనివాస్, ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ దేవన్న, రామాంజనేయులు , ఏపీవో శేఖర్ గౌడ్ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

నిధులు నిర్మాణరంగానికి ఖర్చు చేయాలి

- జిల్లా గౌరవ అధ్యక్షులు పుట్ట ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నిక్సన్

వనపర్తి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వెల్ఫేర్ బోర్డులో ఉన్న నిధులను నిర్మాణరంగ కార్మికులకు ఖర్చు చేయాలని భవ ననిర్మాణ కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు పుట్ట ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నిక్సన్ డిమాండ్ చేశారు. బుధవారం వనపర్తిలోని సీఐటీయూ కార్యాలయంలో ఉపాధ్యక్షులు కే వెంకటయ్య అధ్యక్షతన భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించార్ను. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గాన్ని కష్టాల్లోకి నెట్టి చర్యల్లో భాగంగా పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులుగా మార్చిందని విమర్శించారు. ఎనిమిది నుంచి 12 గంటల పని విధానం బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలు చేయడం ప్రారంభించిందని, కార్మికుల కష్టాలను సొమ్ము దోచుకునేందుకు ప్రభుత్వం సిద్ధపడిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన చట్టాలలో భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన 1996 చట్టం వలస కార్మికుల 1979 చట్టం రద్దు చేయడం ద్వారా దేశంలో ఉన్న పది కోట్లకు పైగా నిర్మాణరంగా కార్మికులకు రాష్ట్రంలో రూ.25 లక్షల పైగా ఉన్న నిర్మాణ రంగ కార్మికులకు పోరాడి సాధించుకున్న హక్కులు హరించుకుపోయాయని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వెల్ఫేరు బోర్డులో ఉన్న నిధులు కార్మికుల కోసం ఖర్చు చేయాలని, 60 సంవత్సరాలు నిండిన కార్మికుడికి వెల్ఫేర్ బోర్డు నిధుల నుంచి రూ.6000 నెలకు పెన్షన్ అమలు చేయాలన్నారు. స్కాలర్షిప్ అమలు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న బిల్లు లను లేబర్ కార్డులను విడుదల చేయాలని కోరారు. ఈనెల 26న వనపర్తి లో జరిగే కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలపై వాహనాల ర్యాలీ ఉంటుందని, కార్మికులందరూ ఏకతాటిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ సహాయ కార్యదర్శి ఓంకార్, నరేందరు, వసంత్ ఉపాధ్యక్షులు రాబర్ట్, నాగరాజు, నరసింహ, బలరాం, గోవిందు, వెంకటన్న, శీను కురుమూర్తిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.



బీహార్ మాజీ ముఖ్యమంత్రికి ఘన నివాళి

పెబ్బేరు : స్వాతంత్ర సమరయోధుడు, బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్ శత జయంతి ఉత్సవాలను నాయీ బ్రాహ్మణ సేవా సంఘం పెబ్బేరు మండల కమిటి ఆధ్వర్యంలో సుభాష్ చౌరస్తాలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఎస్పీ రాష్ట్ర నాయకులు గణపురం కృష్ణ కర్పూరి ఠాకూర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా నాయీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు సదుర్ల శంకర్ మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన స్వాత ంత్ర సమరయోధులు, బీహార్ మాజీ ముఖ్యమంత్రి బడుగు బలహీన వర్గాలకు వెనుకబడిన తరగతులకు చేసిన సేవలను గుర్తించి భారత ప్రభుత్వం భారతరత్న బిరుదు ఇవ్వడం హర్షణీయమని , భారతరత్న అవార్డు ఇచ్చినందుకు భారత ప్రభుత్వానికి, నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ సేవా సంఘం మండల అధ్యక్షులు సదుర్ల శంకర్, నారాయణదాసు బాలకృష్ణ, శాగాపూర్ పరమేష్, సదుర్ల శాంతన్న, నారాయణదాసు పరుశురాం, నారాయణదాసు ఎల్లస్వామి, పులి రాజు, తిరుపతయ్య, పరమేష్, నాయీ బ్రాహ్మణ సేవా సంఘం, సభ్యులు పాల్గొన్నారు..



రాష్ట్రస్థాయికి విద్యార్థుల ఎంపిక



ఆత్మకూరు : రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌కు ఆత్మ కూరు పట్టణంలోని అక్షర మోడల్ స్కూల్ విద్యార్థులు అమీన సమరిన్, మిస్బా ఫాతిమా విద్యా ర్థులు ఎంపికైన సందర్భంగా వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అంద జేశారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహ కులు నాగేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి

వనపర్తి : కష్టకాలంలో ఉన్న రైతులకు, బాధిత కుటుంబాలను పరామర్శించి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మానవత్వం చాటుకున్నారు. నియోజకవర్గం పరిధిలోని వనపర్తి పెబ్బేరు మండలాలకు సంబంధించిన పలువురు బాధితులను నిరంజన్ రెడ్డి బుధవారం వారి ఇళ్లకు వెళ్లి పరామర్శించారు. పెద్దగుడెం గ్రామానికి చెందిన నాగపురి ఆంజనేయులుకు చెందిన రెండు ఎద్దులు ప్రమాదంలో మరణించిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న నిరంజన్ రెడ్డి గ్రామాన్ని సందర్శించి నిర్లక్ష్యం కారణంగా మూగజీవుల ప్రాణాలు పోయినాయని సానుభూతి తెలిపారు. వ్యవసాయంపై ఆధారపడి జీవించే ఆంజనేయులుకు తను స్వయంగా పెంచిన రెండు కోడెలను అందజేశారు. నిరంజన్ రెడ్డి ఉదారతకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో చనిపోయిన పార్టీ కార్యకర్త వెంకటమ్మ కుమారుడు సాయికుమార్‌కి రూ. 2లక్షల జీవిత బీమా చెక్‌ను అందజేశారు. పట్టణంలోని 12వ వార్డుకు చెందిన వడ్డే రమేష్ ఇటీవల ప్రమాదానికి గురై చేయి విరిగిందని తెలుసుకున్న మాజీ మంత్రి బాధితుని ఇంటికి వెళ్ళి పరామర్శించారు. పెబ్బేర్ మండల పార్టీ అధ్యక్షులు వనం రాములు అల్లుడు వరుణ్ యాదవ్ ప్రమాదంలో మర ణించాడు. దీంతో నిరంజన్ రెడ్డి వరుణ్ తల్లితండ్రులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్లు గట్టు యాదవ్, కరుణశ్రీ, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, చెన్నారాములు, గౌని బుచ్చారెడ్డి, వైస్ చైర్మన్. కర్రే స్వామీ, పాతపల్లి గోవిందు, కౌన్సిలర్లు, పార్టీ మండల అధ్యక్షులు మాణిక్యం, వనం రాములు సర్పంచ్ కొండన్న, దేవేందర్, మార్కు ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్, లక్ష్మీకాంత్ రెడ్డి, అశోక్ కుమార్, తిరుమలయ్య, బుచ్చిబాబు, బాలస్వామి, కౌన్సిలర్ అలివేలు గోపాల్, సత్తి, బాలస్వామి, వడ్డే రాజు, వడ్డే యాదగిరి, వడ్డే శ్రీహరి, శ్రీనివాస్ మాజీ సర్పంచ్ నరసింహ, సునీల్ వాల్మీకి పాల్గొన్నారు.



టీ, టిఫిన్ సెంటర్ ప్రారంభం

బీ.ఆర్. ఎస్ పార్టీ నాయకుడు సూర్యవంశం మునికుమార్, శిరీష దంపతులు జిల్లా కేంద్రంలోని జమ్మిచెట్టు దగ్గర ఏర్పాటు చేసిన టీ, టిఫిన్ సెంటర్ ను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. అనంతరం టీ తాగి నిర్వాహకులను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, నాయకులు పాకనాటి కృష్ణ, సదుర్ల రమేష్, గులాం ఖాదర్, గంధం పరంజ్యోతి, బొడ్డుపల్లీ పరుశురాం, ఖాన్, స్టార్ రహీమ్, ఇ మ్రాన్, శరవంద, యువత అధ్యక్షులు సూర్యవశం గిరి, చిట్యాల రామ, బాలరాజు, మోహన్ యాదవ్, రాజోలి నిరంజన్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

వనపర్తి : వనపర్తి జిల్లా కిష్టగిరి గ్రామానికి చెందిన పెద్ద ముక్కుల నరేష్ ఆకస్మాతుగా గుండె పోటుతో మృతి చెందగా ఇట్టి విషయాన్ని ఎన్ టీ ఆర్ – ఫాన్స్ అసోసియేషన్ వనపర్తి టౌన్ ప్రెసిడెంట్ రాములు, వనపర్తి జిల్లా యువజన నాయకుడు ఎర్వ సాయి ప్రసాద్ యాదవ్‌కు తెలి పారు.. వెంటనే స్పందించిన సాయియాదవ్ రూ.10,000వేల ఆర్థిక సహాయం చేశారు. వారి పిల్లలచదువుకు తనవంతు సహాయం చేస్తానని అన్నారు.



బాధిత కుటుంబానికి పరామర్శ



పెబ్బేరు : పెబ్బేరులో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన వరుణ్ యాదవ్‌ని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బుధవారం పరామర్శించారు. బాధితుల ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు పట్టణ మున్సిపల్ చైర్-పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్, వైస్-చైర్మన్ కర్రెస్వామి, గౌని బుచ్చారెడ్డి,వనపర్తి మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్,కౌన్సిలర్లు మేకల సుమతి ఎల్లయ్య యాదవ్,చిన్న ఎల్లారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వనం రాములు, టౌన్ అధ్యక్షుడు దిలీప్ రెడ్డి, మండల మరియు పురపాలక బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు, నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు దినోత్సవాన్ని జయప్రదం చేయండి : తహసీల్దార్

మదనాపురం : జాతీయ ఓటరు దినోత్సవాన్ని జయప్రదం చేయాలని తహసీల్దార్ అబ్రహం లింకన్ తెలిపారు. మదనాపురం మండల కేంద్రంలో బుధవారం విలేఖరులతో ఆయన మాట్లాడారు. మదనాపురంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల అధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రంధాలయ ఆవరణలో ఓటరు ప్రతిజ్ఞ ఉంటుందని వెల్లడించారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అదికారులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

కంప్యూటర్ వితరణ

పెబ్బేరు : స్థానిక మండల వ్యవసాయ కార్యాలయానికి అద్విత మ్యాంగో ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్, జీబి నేచురల్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో బుధవారం కంప్యూటర్ వితరణ చేసినట్లు కంపెనీ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి చంద్రమౌళి, అద్వైత మామిడి రైతు ఉత్పత్తిదారుల సంస్థ డైరెక్టర్లు ప్రవీణ్ కుమార్ రెడ్డి, రామచంద్రారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సంస్థ ప్రతినిధులు చంద్రశేఖర్, కోటేశ్వర్ రెడ్డి, ఏఈవోలు ఆంజనేయులు, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.



ఇద్దరు ఉద్యోగస్తులను విధుల నుండి సస్పెన్షన్

నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్సీ కార్పొరేషన్ నిధులను ఫేక్ ఏజెన్సీలను సృష్టించి నిధులను మళ్లించిన సొంత అకౌంట్‌లోకి ప్రభుత్వ నిధులను దుర్వినియోగంకు సంబంధించిన అంశంలో కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ఇద్దరు ఉద్యోగస్తులను విధుల నుండి సస్పెన్షన్ చేశారు. నిధుల మళ్లింపుపై ఇద్దరి ఉద్యోగస్తులపైన పోలీస్ కేసు నమోదు చేసి, వారికి సంబంధించిన అకౌంట్లను సీజ్ చేసినట్లు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామ్లాల్ తెలిపారు. ఇద్దరు ఉద్యోగస్తులపై ఎంక్వయిరీ అధికారిని నియమించినట్లు, మళ్లింపు నిధులను రికవరీ చేయనున్నట్లు అయన ఈడీఎస్సీ కార్పొరేషన్ రామ్‌లాల్ తెలిపారు.

మైనార్టీ లోన్ వెరిఫికేషన్



బిజినేపల్లి : మండలంలోని బుధవారం మైనార్టీ కార్పొరేషన్ ద్వారా లోన్లు లబ్ధిపొందిన లబ్ధిదారుల షాపులను వెరిఫికేషన్ ఎంపీ డీవో ఈ.కృష్ణయ్య ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. దీనిలో భాగంగా ఎండి.సుల్తాన్ పాలెం ఆటోమొబైల్ స్పేర్స్ పార్ట్స్ సేల్, సర్వీస్ అదేవిధంగా ఎండి.జాంగిర్ భాష పాలెం టిఫిన్ సెంటర్, ఎస్కే రఫిక్ మంగనూరు బేకరీ షాపులను, అదేవిధంగా ముజీఫ్ మంగనూరు సెల్‌ఫోన్ సర్వీసింగ్ షాపులను తనిఖీ చేశారు. ప్రభుత్వం నుంచి వచ్చిన ఆర్థికసాయం ద్వారా వీళ్ల లబ్ధిపొందుతూ తమ ఆర్థిక పరిస్థితులను మెరుగుపరుచు కుంటున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీవో రాములు నాయక్ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



బిజినేపల్లి : ప్రజల పక్షాన నిలుస్తున్న ఏకైక పత్రిక తెలుగు సత్తా అని బిజినపల్లి ఎస్సై రాములు యాదవ్ అన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు వెలికితీస్తూ ప్రజల పక్షాన తెలుగు సత్త పత్రిక పనిచేస్తుందన్నారు. బుధవారం పోలీస్ స్టేషన్ ఆవరణంలో తెలుగు సత్తా నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో తెలుగు సత్తా మండల రిపోర్టర్ ఎం.నరసింహ, నవతెలంగాణ మండల రిపోర్టర్ మహేష్, పోలీస్ స్టేషన్ స్టాఫ్ తొలి కిరణం రిపోర్టర్ తిరుపతి యాదవ్, సీనియర్ రిపోర్టర్ జయపాల్, కాంగ్రెస్ నాయకులు గుమకొండ వెంకటయ్య పాల్గొన్నారు.

నేడు వంకేశ్వరంలో గంధోత్సవం

పదర : మండల పరిధిలోని వంకేశ్వరం గ్రామంలో ఈనెల 26న సైదులు బాబా దర్గా గంధోత్సవం ఉంటుందని నిర్వాహకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం సాయంత్రం భక్తురాలు పుల్లమ్మస్వామి ఇంటి నుండి డప్పు వాయిద్యాలు, విద్యుత్ దీపాలతో అలంకరణ చేసిన ప్రభతో, పూలు, గంధం, అత్తరు, పన్నీరు, శెంటు, దట్టి, జెండాలు, సుగంధ ద్రవ్యాలును రెండు గుర్రాలపై తీసుకెళ్తారని తెలిపారు. అదే విధంగా కోలాటాలు, చిటు కుల భజన తదితర సాంస్కృతిక కార్యక్రమాలతో గ్రామ పురవీధుల్లో ఊరేగించి అనంతరం గ్రామ శివారు గుట్టపై ఉన్న దర్గా సన్నిధికి చేరుకుంటారని వారు తెలిపారు. శుక్రవారం కందూరు, జాతర, అన్నదాన కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు అనిత తిరుపతయ్య, ఉషావరుణ్, మౌనిక వెంకటేలు పేర్కొన్నారు.

మల్లు రవిని, తిరుపతిరెడ్డిలకు సన్మానాలు

కల్వకుర్తి టౌన్ : తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డిని కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు. మాజీ సర్పంచ్ ఆనంద్‌కుమార్, వెల్దండ సర్పంచ్ భూపతిరెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, సంజీవ్ యాదవ్, శశిపాల్ రెడ్డి తిరుపతిరెడ్డికి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ప్రస్తుతం నెల కొన్న రాజకీయ పరిస్థితులపై వారు చర్చించారు. కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా నియమితులైన మాజీ ఎంపీ డాక్టర్ మల్లురవిని నాయకులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

నూతన డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

కందనూలు : ఏఐటీయూసీ డైరీ, క్యాలెండర్ జాయింట్ కలెక్టర్ సీతారామ రాజ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల పక్షాన 100 ఏండ్ల నుండి నిత్యం అలుపెరుగని పోరాటాలు చేసుకుంటూ ఎన్నో పక్షాన ఫలితాలను అందించిన ఏకైక సంఘం ఏఐటీయూసీ అన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్, వివోఏల సంఘం జిల్లా అధ్యక్షులు బి.శ్రీనివాసులు, హమాలి సంఘం టౌన్ అధ్యక్షులు కొత్త రామస్వామి, సీపీఐ టౌన్ కార్యదర్శి కపిలవాయి గోపిచారి, సెంట్రింగ్ యూనియన్ జిల్లా నాయకులు వాడాల బాలపీరు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

పెద్దకొత్తపల్లి : మండలం పరి ధిలోని చంద్రబండ తండా గ్రామానికి చెందిన పాతులావత్ నిరంజన్ అనారోగ్యంతో మృతి చెందాడు. విషయాన్ని తెలుసుకున సర్పంచ్ రామ్‌లాల్‌నాయక్ మృతుని ఇంటికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగడ సాను భూతి తెలిపారు. ఆయన వెంట ఉపసర్పంచ్ రవినాయక్, వార్డు సభ్యులు ఉన్నారు.

ఇసుక అవసరమైతే మీ సేవలో దరఖాస్తు చేసుకోండి

తిమ్మాజిపేట : ఇసుక అవసరం ఉన్నవారు మీసేవ ద్వారా ఆన్లైన్‌లో దర



ఖాస్తు చేసుకోవాలని తహసిల్దార్ జెకె.మోహన్ సూచించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన మైనింగ్ సిబ్బంది బుధవారం తహసిల్దార్‌ను కలిసి ఇసుక సరఫరాపై అవసరమైన పత్రాలను ఆయనకు అందజేశారు. అవంచ సమీపంలోని దుందుభి వాగు నుండి తిమ్మాజిపేట, బిజినపల్లి మండలాలకు చెందిన ప్రజలకు ఇసుక అందజేసేందుకు ప్రభుత్వ నిర్ణయించిందన్నారు. ఇసుక కావాల్సినవారు మీసేవకు వెళ్లి ఎన్ని ట్రాక్టర్ల ఇసుక కావాలో దరఖాస్తు చేసుకుంటే ఇసుక ఇంటికి చేరుతుందన్నారు. అయితే ఇసుక సరఫరా చేసే ట్రాక్టర్ యజమానులు రూ.15వేలు ముందుగా మైనింగ్ ఏడీ పేర డిపాజిట్ చేయాలని తహసిల్దార్ సూచించారు. పూర్తి వివరాలకు జిల్లా కేంద్రంలోని మైనింగ్ కార్యాలయంలో ట్రాక్టర్ యజమానులు సంప్రదించాలని ఆయన సూచించారు.

జిల్లా కన్వీనర్‌గా నీలం కృష్ణ

పెద్దకొత్తపల్లి : హైదరాబాదులో నిర్వహించిన తెలంగాణ ప్రైవేట్ స్కూల్స్, కళాశాలల వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర సమావేశంలో భాగంగా రాష్ట్ర అధ్యక్షులు కాటేపాల హుస్సేన్ ఆదేశాల మేరకు నాగర్‌కర్నూల్ జిల్లా కన్వీనర్‌గా నీలం కృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామక పత్రాన్ని అందజేసినట్లు రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్, సూర్యనారాయణ, రవి, మల్లేష్, రమేష్, శివుడు పాల్గొన్నారు.

కర్పూరి ఠాగూర్‌కు ఘన నివాళులు

కందనూలు : బీహార్ మాజీ సీఎం, దివంగత నేత కర్పూరి ఠాకూర్‌కి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించి గౌరవించడం హర్షనీయమని నాయీ బ్రాహ్మణ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు వనపట్ల సుబ్బయ్య అన్నారు. పట్టణంలో బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనకబడిన కులాల కోసం నిరంతరం సేవ చేసిన మహనీయులని జననాయక్‌గా జనం పిలుచుకుంటారన్నారు. ఆయన కృషిని గుర్తించి భారతరత్న బిరుదు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు సదుర్ల తిర్పతయ్య, ప్రధాన కార్యదర్శి పురుషోత్తం, యం.శివుడు, యన్.బాలస్వామి, శేఖర్, యస్.బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కోసం బాధితుల ఆందోళన

నవతెలంగాణ-కల్వకుర్తి



లక్కీడీప్ ద్వారా ఎంపిక చేసిన బాధితులకు వెంటనే డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలనే డిమాండ్‌తో కల్వకుర్తిలో బాధితులు బుధవారం ఆందోళనకు దిగారు. బాధితుల సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించి, తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా డబల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలని మహిళలు నినాదాలు చేశారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయం వద్దకు ర్యాలీగా వెళ్లి అక్కడ ధర్నా చేశారు. అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఆ తర్వాత మున్సిపల్ కార్యాలయం వద్దకు చేరుకొని అక్కడ కొద్దిసేపు ధర్నా చేశారు. అనంతరం చైర్మన్ సత్యం, కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ ఆరు నెలల క్రితం కలెక్టర్ సమక్షంలో లక్కీడిప్ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి ఇప్పటివరకు వారికి ఇండ్లు అప్పగించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీల రాజకీయ లబ్ధికోసం పేద ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం ఏమిటని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు అప్పగిం చాలని, లేదంటే ఆందోళన మరింత ఉధృతం చేస్తామని మహిళలు హెచ్చరించారు.

భూసేకరణ పనులు వేగవంతం చేయాలి

- కలెక్టర్ పి.ఉదయ్ కుమార్

నవతెలంగాణ-కందనూలు

ఇరిగేషన్, జాతీయ రహదారులకు సంబంధించి భూసేకరణ పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ఆదేశించారు. బుధవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్లో ఇరిగేషన్, రెవెన్యూ, జాతీయ రహదారి ఇంజనీర్లు, అధికారులతో భూసేకరణ, ఇరిగేషన్ పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఎస్ఎల్‌బీసీ, పాలమూరు-రంగారెడ్డి, ఉమామహేశ్వర రిజర్వాయర్, దిండి బ్యాలెన్సింగ్ రిజర్వయర్, జాతీయ రహదారి పనులకు సంబంధించి, భూసేకరణ కారణంగా నిలిచిపోయిన పనులు, పునరావాస కేంద్రాల పురోభివృద్ధి, ఇతరత్రా సమస్యలపై చర్చించి పలు సూచనలు చేశారు. పబ్లికేషన్స్, అడ్మిన్‌కు సంబంధించిన బడ్జెట్ ఈఎన్‌సీ నుండి విడుదల చేయించాలని ఇరిగేషన్ అధికారులను సూచించారు. అచ్చంపేట నియోజకవర్గానికి సంబంధించి ప్యాకేజ్-29 కింద అవసరమైన భూసేకరణ పనులు వేగవంతం చేయాలన్నారు. ప్యాకేజ్-30కి సంబంధించి డీపీఆర్ ప్రకారం ఆమోదిత అలైన్మెంట్ ప్రకారం పనులు కొనసాగించాలన్నారు. మార్కండేయ రిజర్వాయర్‌పై సమీక్షిస్తూ భూసేకరణ పనులు పీఎన్ స్టేజ్‌లో ఉన్నవాటిని అవార్డ్ స్టేజ్‌కి తీసుకురావాలని రెవెన్యూ అధికారులు ఆదేశించారు. దిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు సంబంధించి నాగర్‌కర్నూల్ జిల్లాలో ఉన్న ముంపు బాధితుల కొరకు వారికి దగ్గరనే ఉన్న నల్గొండ జిల్లాలో పునరావాసం కల్పించేందుకు స్థలం కే



టాయిస్తే ముంపు బాధితులతో మాట్లాడి తరలించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ విషయంలో నల్గొండ జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి చర్యలు తీసుకోవాలని నల్గొండ జిల్లాకు సంబంధిన ఈఈ ఇరిగేషన్‌ను సూచించారు. జిల్లాలో కల్వకుర్తి నుండి నంద్యాలకు వెళ్లే జాతీయ రహదారి జిల్లాలో 79.3 కిలోమీటర్లు మేరకు సాగనున్న రహదారి విస్తీర్ణ పనులకు 110హెక్టార్ల భూసేకరణ కావలసి ఉండగా ఇప్పటివరకు 60హెక్టార్ల భూ సేకరణ అవార్డు కాగా, ఇంకా కావలసిన 50హెక్టార్ల భూ సేకరణను త్వరితగతిన పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాకు మంజూరైన జాతీయ రహదారి వివిధ ప్రాజెక్టుల భూసేకరణ ఇతరత్రా పనుల విషయంలో ఎప్పటికప్పుడు రెవిన్యూ, ఇరిగేషన్, జాతీయ రహదారి శాఖల అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, కే.సీతారామారావు, పాలమూరు-రంగారెడ్డి ఎస్సీ సత్యనారాయ ణరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ ఆర్డీఓ రామ్‌రెడ్డి, కల్వకుర్తి ఆర్డీవో శ్రీనివాసులు, అచ్చంపేట ఆర్డీఓ గోపిరామ్, కొల్లాపూర్ ఆర్డీఓ నాగరాజ్, ఇరిగేషన్ ఈఈలు మురళి, సంజీవరావు, జాతీయ రహదారి ఈఈ కల్వకుర్తి రాజేందర్, డీపీఆర్ఓ సీతారాం, వివిధ ఇరిగేషన్ ప్రాజెక్టుల ఏఈలు, డిఈలు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

జంతు సంక్షేమం ప్రతి పౌరుడి బాధ్యత : కలెక్టర్

జంతు సంక్షేమ చట్టాలను విధిగా పాటించాలని కలెక్టర్ ఉదయ్‌కుమార్ అన్నారు. జంతు సంక్షేమం కోసం ప్రజలు పాటించాల్సిన నిబంధనలు అనే కరపత్రాన్ని విడుదల చేశారు. వీధులలో తిరిగే కుక్కలు, పిల్లులు, ఆవులు తదితర జంతువుల పట్ల కరుణతో వ్యవహరించాలన్నారు. వాటికి ఆహారం త్రాగునీరు అందించాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా రవాణా జరుగుట గమనించినచో సంబంధిత శాఖలకు పౌరులు ఫిర్యాదు చేయాలన్నారు. జంతువుల పట్ల కరుణతో ఉండి వాటిని సంరక్షించవలెను. ఈ కార్యక్రమంలో జిల్లా పశువైద్య, పశుసంవర్ధక అధికారి డాక్టర్ జి.వి.రమేష్, సీపీఓ భూపాల్ రెడ్డి, డీడీ గ్రౌండ్‌వాటర్ రమాదేవి, డా.కల్పన, శ్రావణి పాల్గొన్నారు.

ఘనంగా బాలికల దినోత్సవ వేడుకలు





నవతెలంగాణ-కందనూలు

బాలికల పరిరక్షణ అందరి బాధ్యత అని, బాలికలకు అవకాశాలు కల్పిస్తే ఆకాశమే హద్దుగా ఎదిగి ఆత్మస్థైర్యంతో అన్ని రంగాల్లో రాణిస్తారని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం పట్టణంలోని క్రీడా మైదానంలో జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బేటి పడావో-బేటీ బచావో కార్యక్రమంలో జిల్లా కస్తూర్బ బాలికల పాఠశాలల విద్యార్థినిలకు క్రీడా పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాలికా సంరక్షణతో పాటు సాధికారిత కల్పించాలన్నారు. భ్రూణ హత్యల నిరోధాన్ని సామాజిక బాధ్యతగా తీసుకుని వ్యతిరేకించాలన్నారు. కబడ్డీ, కోకో, అథ్లెటిక్, టెన్నికోర్ట్ క్రీడల్లో ప్రథమ బహుమతి సాధించిన తాడూర్, లింగాల, పెద్దకొత్తపల్లి, ఉప్పునుం తల కేజీబీవీల విద్యార్థినిలకు బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష గణాంకాధికారి మధుసూదన్ రెడ్డి, కేజీబీవీల పర్యవేక్షణ అధికారి సూర్య చైతన్య, వీహబ్ ఉమెన్ డిస్ట్రిక్ కో-ఆర్డినేటర్ శ్వేత, జిల్లా క్రీడాల అధికారి సీతారాం, డీసీపీఓ చైర్మన్ లక్ష్మణ్‌రావు, ఎస్‌జిఎఫ్ సెక్రెటరీ పాండు, కేజీబీవీల ప్రత్యేక అధికారులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

అచ్చంపేట : ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అచ్చంపేట వారి ఆధ్వర్యంలో బుధవారం జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాలలలో అంగన్వాడి సెంటర్లలో బాలికలకు అవగాహన కల్పించారు. సూపర్వైజర్ విజయ మణెమ్మ మాట్లాడారు. బాలికలకు చిన్నప్పటి నుంచే బాలురతో సమానంగా చదివించి సమాన అవకాశాలు కల్పిస్తే వారు కూడా అన్ని రంగా ల్లో అభివృద్ధి సాధిస్తారు.

బిజినేపల్లి : మండలంలోని కృషి విజ్ఞాన కేంద్రం పాలెం ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవం వేడుకలు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం వట్టెంలో నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ టి.ప్రభాకర్‌రెడ్డి ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ కృషి విజ్ఞాన కేంద్రం పాలెం బాలికల స్వాలంబన, స్వాతంత్రం కోసం సాధికారత ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమంలో ఈ-జ్యోత్స్న గృహ విజ్ఞాన శాస్త్రవేత్త కేవీకే, పి.నాగలక్ష్మి స్పెషల్ ఆఫీసర్ కస్తూర్బా గాంధీ విద్యాలయం వట్టెం, సహ ఉద్యోగులు విద్యార్థులు పాల్గొన్నారు.



పదర : మండల కేంద్రంలో 2వ అంగన్వాడి కేంద్రంలో బుధవారం బాలికల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ సునీత, అంగన్వాడీ టీచర్స్ పద్మ, విజ యలక్ష్మి, జయలక్ష్మి, జాబేదా, విజయమ్మ, నారాయణమ్మ, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు..

కల్వకుర్తి : జాతీయ బాలికల దినోత్సవం పట్టణంలోని సావిత్రిబాయి పూలే ఒకేషనల్ కళాశాలలో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. సబ్ రిజిస్ట్రార్ సుశీల ముఖ్యఅతిథిగా హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల నిర్వాహకులు రాజేందర్, అధ్యాపకులు ప్రవళిక, రహమత్, నవీన్, అమీర్, సిద్ధార్థ రాజు పాల్గొన్నారు.



నామమాత్రంగా సర్వసభ సమావేశం

నవతెలంగాణ-వంగూరు

మండల కేంద్రంలో రైతు వేదికలో ఎంపీపీ భీమమ్మ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచులు ఐదేళ్లగా సేవలందించిన కష్టసుఖాల తీరును అడిగి ఒకరకరితో మాట్లాడించి వారు పడ్డ కష్టాలను అడిగి తెలుసుకున్నారు. సర్పంచులు గతంలో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు రాకుంటే ఎవరు కూడా బెంగపడకూడదని, ఆ బిల్లులు తెప్పించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. 27 గ్రామపంచాయతీల సర్పంచులను గౌరవంగా సన్మానించారు. గత ప్రభుత్వంలో ఉన్న సర్పంచులు ఎంత అభివృద్ధి చేసిరో చేయలేదో నాకు తెలియదు కానీ, ప్రస్తుతం ప్రతి గ్రామపంచాయతీలో అభివృద్ధి జరగటానికి నా కృషి ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి సొంత గ్రామమైన కొండారెడ్డిపల్లి గ్రామానికి 100కోట్లతో అండర్ డ్రైనేజీ సెంటర్ లైటింగ్ రంగాపూర్ గ్రామానికి మూడు కోట్లు వంగూరు మండల కేంద్రంలో సెంటర్ లైటింగ్ రోడ్డు విస్తరణ పనులకు గాను కొద్ది రోజులలోనే వంగూరు మండల రూపురేఖలు మారుతాయన్నారు. ఇప్పటికి గ్రామాలలో ఉన్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. సర్పంచులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఫోటో కాల్ పాటించకుండా సర్పంచులను అగౌరవపరచారని కొందరు సభ దృష్టికి తీసుకువచ్చారు.



సర్పంచ్ అంటే గ్రామ ప్రథమ పౌరుడని గుర్తు చేశారు. అనంతరం కేజీబీవీ పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంతో అక్కడికి వెళ్లి సందర్శించి విద్యార్థుల స్థితిగతులు, బాగోగులను అడిగి వారి సమస్యలను తీర్చుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కెవిఎన్.రెడ్డి, వైస్ ఎంపీపీ సంధ్య, సింగిల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి, గురువయ్య గౌడ్, జిల్లా కో-ఆప్షన్ సభ్యులు హమీద్, తహసిల్దార్ కిరణ్మయి, ఎంపీడీవో విజయభాస్కర్, ఎంఈఓ శంకర్ నాయక్, సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, కేజీబీవీ ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.

క్రీడలు ప్రతి విద్యార్థికి అవసరం

- జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి సీతారం

నవతెలంగాణ-కందనూలు

జిల్లా కేంద్రంలోని నెల్లికొండ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని ఆటల పోటీలను నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కమర్ షాజహాన్ సుల్తానా తెలిపారు. ఆటల పోటీలకు ముఖ్యఅతిథిగా జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి సీతారాం హాజరై క్రీడలను ప్రారంభించారు. అనంతరం సీతారాం మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు తప్పనిసరని క్రీడలను బాల్యదశ నుంచే ప్రోత్సహించడం ద్వారా వారిలో ఉన్న నైపుణ్యాలను వెలికి తీయవచ్చున్నారు. కళాశాలలో విద్యార్థులకు గణతంత్ర వేడుకలను దృష్టిలో ఉంచుకొని ఆటల పోటీలను నిర్వహించడం సంతోషమన్నారు. విద్యార్థులతో కాసేపు మాట్లాడి స్వయంగా ఆటలో పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు షేక్ ఖాజబి, కోదండరాములు, వనిత, ఉమాదేవి, ముజఫర్, దశరథం, అమర్ పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : గణతంత్ర దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలోని హైస్కూల్ గ్రౌండ్‌లో విద్యార్థులకు వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ వాలీబాల్ పోటీల ఫైనల్ మ్యాచ్‌ను బుధవారం గ్రామ సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వరరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ వార్డు మెంబర్ ఎల్లయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మదిలేటి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులలో రక్తహీనత నివారణే ఎనీమియా ముక్త్ భారత్ లక్ష్యం

- జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.రవికుమార్ నాయక్

నవతెలంగాణ-కందనూలు

అనీమియా ముక్త్ భారత్ కార్యక్రమాన్ని ఉయ్యాలవాడలోని మహాత్మ జ్యోతిబా పూలే బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.రవికుమార్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో రక్తహీనత లోపం లేకుండా ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఎనీమియా ముక్త్ భారత్ కార్యక్రమమని ప్రారంభించిందన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.కె.సుధాకర్‌లాల్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకి హిమోగ్లోబిన్ రక్త పరీక్షలు నిర్వహించి రక్తహీనత ఉన్న వారికి సరైన అవగాహన కల్పించి వారికి ఐరన్ ఫోలిక్ మాత్రలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రక్తహీనత లోపం వల్ల తరుచుగా వచ్చే సమస్యల గురించి తెలిపారు. కార్యక్ర మంలో ప్రిన్సిపల్ వెంకట్ రెడ్డి, వైద్యులు ఉమేర, శివ, విద్య సాగర్, ఆర్. శ్రీనివాసులు, డి.కుమార్ ఆర్.బి.ఎస్.కె. సిబ్బంది వినోద్, స్వప్న, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : బాలికలు ఆరోగ్యం అశ్రద్ధ వహించకూడదని వెంటనే వైద్య



పరీక్షలు చేయించుకోవాలని బాలికలకు మండల వైద్యాధికారి డాక్టర్ విజయ కుమార్ సూచించారు. మండల పరిధిలోని కస్తూర్బా స్కూల్‌లో కిశోర బాలికలకు ఎనీమియా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా బాలికలకు హిమోగ్లోబిన్ పరీక్షలు బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్‌బిఎస్‌కే వైద్యాధికారి సుఫియన్, సిహెచ్ఓ శ్రీనివాసులు, కస్తూరిబా స్కూల్ ప్రిన్సిపల్ లలిత, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ



నవతెలంగాణ-బిజినేపల్లి

మండల ఎస్సై రాములు యాదవ్, ఎస్సై గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించారు. అదేవిధంగా నెంబర్ ప్లేట్ సరిగా లేని వాహనాలను డ్రైవింగ్ లైసెన్స్ లేని వాహనాలను తనిఖీ చేసి చలనాలు విధించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ వాహనాలకు సంబంధించిన డాక్యుమెంట్లు వెంబడి ఉండాలని, తాగి వాహనాలు నడపవద్దని సూచించారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేస్తామని కావున ఖచ్చితంగా ప్రతిఒక్క వాహనానికి నెంబర్ ప్లేట్, డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సీ ఉండాలని కోరారు.

స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ మంజూరు

- స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ



అచ్చంపేట : విద్యార్థులు, నిరుద్యోగులకు వివిధ రంగాల్లో శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించేందుకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ పనిచేస్తుందని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ఎన్టీఆర్ స్టేడియం పక్కన ఉన్న స్థలాన్ని బుధవారం పరిశీలించి మాట్లాడారు. అచ్చంపేటకు స్కిల్ డెవలప్మెంట్ కేంద్రం మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. 25కోట్లతో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాక్ ఆధ్వర్యంలో నిర్వహించే స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలను అచ్చంపేట, నల్గొండ నియోజకవర్గాలకు కేటాయించారన్నారు. అచ్చంపేటకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ మంజూరు చేయడం పట్ల నల్లమల ప్రాంతంలో ఉన్న నిరుద్యోగులు, విద్యార్థులకు మెరుగైన శిక్షణ అందించి వారిని వివిధ రంగాల్లో ఉద్యోగాలు కల్పించే విధంగా కృషి చేస్తామన్నారు.

ఎరువులు అధిక ధరకు విక్రయిస్తే కఠిన చర్యలు

తిమ్మాజిపేట : రైతులకు ఎరువులను ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి కమల్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఉన్న ఆగ్రో రైతు సేవ కేంద్రాలను ఆయన తహసిల్దార్ జేకే.మోహన్‌తో కలిసి తనిఖీల నిర్వహించారు. ఈ సందర్భంగా ఫర్టిలైజర్ లైసెన్స్, డోర్ నెంబర్ గోడౌన్లను తనిఖీ చేశారు. డీలరును వారి కొచ్చిన ఎరువులను పీఓఎస్ మిషన్లో దాని ద్వారానే



రైతులకు ఎరువులను విక్రయించాలని ఆదేశించారు. పిఓఎస్ మిషన్లో స్టాక్ రిజిస్ట్రేషన్‌లో ఎరువుల నిలువలను ఎప్పటికప్పుడు సరి చేసుకోవాలని సూచించారు. ఎరువులను ఎమ్మా ర్పీ కంటే ఎక్కువ ధరలకు రైతులకు విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ

మరికల్ : నవ తెలంగాణ దినపత్రికలో వచ్చే అక్షరం ప్రజల పక్షంగా ఉంటుందని నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికారెడ్డి అన్నారు. బుధవారం మరికల్ మండలకేంద్రంలో నవతెలంగాణ దినపత్రిక 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి సమాజంలో నవ తెలంగాణ పత్రిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వెళ్లే విధంగా ఉంటుందని పేర్కొన్నారు. మన సమాజంలో జరుగుతున్న అనేక విషయాలను వార్తల రూపంలో ప్రజలకు తెలియజేస్తున్న పత్రిక నవతెలంగాణ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బీ. వీరన్న, పట్టణఅధ్యక్షులు హరీష్, మహిళా సీనియర్ నాయకురాలు వినతమ్మ, సూర్య మోహన్ రెడ్డి, కాటకొండ ఆంజనేయులు, శ్రీకాంత్‌రెడ్డి, జే. మల్లయ్య, రామకృష్ణారెడ్డి, రఘు, రామకృష్ణ, జంగిడి అంజనేయులు, జీ. గోవర్ధన్, జీ. రఘు, భూ సంరక్షణ కమిటీ సభ్యులు, పీ. రఘు, ట్రైసన్ రఘు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక



ధన్వాడ : ఈ నెల 25 నుంచి 28 వరకు జోహార్ లాల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ విద్యా విహార్. బోర్వాన్ .తస్లీకసర్వార్డ్. కర్గోనియా. జిల్లా మధ్యప్రదేశ్లో జరిగే 36వ జాతీయ స్థాయి బాలబాలికల నెట్ బాల్ పోటీలకు స్థానిక కొండాపూర్ కులంలో ఒకేషనల్ మొదటి సంవత్సరం చదువుతున్న సీ.శ్రీను , బీ. గోపి లు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ రాజారాం తెలిపారు. ఈ విద్యార్థులు గత నెలలో నాగార్జున సాగర్ లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి నారాయణపేట జిల్లా జట్టుకు బంగారు పతకం సాధించడంలో కీలక భూమిక ప్రదర్శించి తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారని తెలిపారు. విద్యార్థుల ఎంపిక పట్ల వైస్ ప్రిన్సిపాల్ సురేష్ రావు, నాగమణి హౌస్ మాస్టర్స్ పురుషోత్తం, సాయిబాబా , ఫిజికల్ డైరెక్టర్ కోచ్ డాక్టర్ రామ్మోహన్ గౌడ్ , పీఈటి సుగుణాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

క్రీడల్లో ప్రతిభ కనబర్చిన బాలికలను అభినందించిన కలెక్టర్



నారాయణపేటటౌన్ : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్, సబ్ నేషనల్ ఛాంపియన్ షిప్, సబ్ జూనియర్ నేషనల్ స్థాయిలో ప్రతిభ చాటిన నారాయణపేట, ధన్వాడ, మరికల్ కు చెందిన బాలికలను నారాయణపేట కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందించారు. బుధవారం జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని సీడీపీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇటీవల జరిగిన స్కూల్ గేమ్ ఫెడరేషన్ నేషనల్ కబడ్డీ పోటీలో ప్రతిభ చాటిన బాలికలు అక్షయ, నెట్ బాల్ పోటీలో ప్రతిభ చాటిన కావ్య, రెజ్లింగ్ లో ప్రతిభ చాటిన నాగలక్ష్మి లను కలెక్టర్ కోయ శ్రీ హర్ష శాలువాతో సన్మానించి ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లోనూ జిల్లాకు చెందిన బాలికలు ప్రతిభ చాటడం అభినందనీయం అన్నారు. భవిష్యత్‌లోనూ అన్ని రంగాల్లో రాణించి జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, పుట్టిన ఊరికి, జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో డీడబ్ల్యూఓ వేణుగోపాల్, కోఆర్డినేటర్ నర్సింహులు, డీ.వై.ఎస్.ఓ వెంకటేష్, వ్యాయామ ఉపాధ్యాయులు చెన్నారం వెంకటప్ప, స్వప్న, కోచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన కలెక్టర్ ..

జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని నారాయణపేట జిల్లా కేంద్రంలోని సీడీపీఓ కార్యాలయ ఆవరణలో బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బాలికలతో కలిసి మొక్కలను నాటారు. మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. అనంతరం నూతనంగా నిర్మించిన సీడీపీఓ కార్యాలయాన్ని జిల్లా మహిళా సాధికారిత కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. కార్యాలయాలకు సరిపడా ఫర్నిచర్‌ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీడబ్ల్యూసీ వేణుగోపాల్, సీడీపీవో, సూపర్‌వైజర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

- అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్



నారాయణపేటటౌన్ : కోస్గి ,మద్దూర్ మండలాలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ అన్నారు. బుధవారం డీఆర్డీఓ , ఈ ఈపీఆర్ ఎంపీడీవో ఎంపీవోపీ ఈ పీఆర్‌లతో అదనపు కలెక్టర్ తన ఛాంబర్ లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పథకాల అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. కోస్గి, మద్దూరు మండలాలలో పర్యటించి నివేదిక సమర్పించాలన్నారు.

జాతీయ ఓటర్ దినోత్సవంపై అవగాహన

ఉండవల్లి : జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు గురువారం పత్యేక ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి వేడుకలను నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ వెంకట్రావు అన్నారు. బుధవారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా బీఎల్‌ఓలు, సిబ్బందికి ప్రచారంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు చాలా విలువైందని, దాని ప్రాముఖ్యతను తెలుపుతూ ప్రతి ఒక్కరికి అవగాహన ఉండేందుకు అధికారులు అన్ని విధాల చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు.. ఓటర్ల నమోదుపై అవగాహన కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యాపక బృందం, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వచ్చే పార్లమెంట్ ఎన్నికలకు సహకరించాలి

- జిల్లా అధ్యక్షుడు కేశవరావు

గట్టు : వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతిఒక్కరూ సహకరించాలని జోగులాంబ గద్వాల్ జిల్లా అధ్యక్షులు కేశవ్ రావు అన్నారు. బుధవారం బహుజన సమాజ్ పార్టీ మండలం అధ్యక్షులు తిమ్మప్ప ఆధ్వర్యంలో మండలం కేంద్రంలో బీఎస్పీ నాగర్ కర్నూల్ పార్లమెంట్ సమీక్షా నిర్వహించారు. ఈ సమావేశానికి జోగులాంబ గద్వాల్ జిల్లా అధ్యక్షులు కేశవ్ రావు , గద్వాల్ నియోజకవర్గం ఇంచార్జి అతికూర్ రెహమాన్ హాజరై మాట్లాడుతూ మహనీయుల ఆశయంతో కూడుకున్న పార్టీ కేవలం బీఎస్పీ మాత్రమేనన్నారు. రాబోయే ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ నియోజకవర్గం ఇంచార్జి మధుగౌడ్ , గద్వాల్ నియోజకవర్గం అధ్యక్షులు బండారి రాజు, నియోజక వర్గ ఉపాధ్యక్షులు గోపాల్‌రెడ్డి , నియోజకవర్గం సెక్రటరీలు ముని,సవరన్న,సునంద,అయిజ మండలం అధ్యక్షులు ఈరన్న పాల్గొన్నారు.

రోడ్డు నిబంధనలు పాటించాలి : ఎస్ఐ



గట్టు : వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించాలని ఎస్ఐ నందికర్ అన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాలను పురస్కరించుకొని మండలంలోని బలగేర లో రోడ్డు భద్రతా నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎస్పీ ఆదేశాల మేరకు.. బుధవారం గట్టు మండలం బలగేరలో రోడ్లపై వెళ్లే వాహనదారులు వారి భద్రతా కోసం రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ హెల్మెట్ ధరించిన వాహన దారులకు పుష్పాలు అందజేసి గట్టు పోలీసులు అభినందించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. (ఈ సందర్భంగా గట్టు ఎస్సై మూడు రోజుల పాటు హెల్మెట్ ధరించిన వారిని అభినందిస్తూ మూడు రోజుల తరువాత హెల్మెట్ ధరించని వారికి జరిమానాలు విధించడంతో పాటు జరిమానాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వాహన దారులు ఇంటి నుంచి బయటకు వెళ్ళేటప్పుడు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, అనుకొని ప్రమాదాల వల్ల కుటుంబాలు ఇంటి పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందని, వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని ఆకాంక్షించారు. హెల్మెట్, షీట్ బెల్ట్ తప్పని సరి ధరించాలని , అతి వేగం, ర్యాస్ డ్రైవింగ్, మద్యం త్రాగి డ్రైవింగ్ చేయటం, మొబైల్స్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయటం వంటివి చేయవద్దని పోలీస్ అధికారులు వాహనదారులకు సూచించారు.

ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న..

బీజేపీని ఓడించండి



- రౌండ్ టేబుల్ సమావేశంలో.. సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు
- రేపు 26న వాహన ర్యాలీ,
- ఫిబ్రవరి 16న గ్రామీణ భారత్ బంద్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బీజేపీని ఓడించాలని సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ జక్కుల వెంకటయ్య పిలుపునిచ్చారు. బుధవారం సీఐటీయూ జోగులాంబ గద్వాల జిల్లా కార్యాలయంలో సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ జక్కుల వెంకటయ్య అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చారిత్రాత్మక రైతు ఉద్యమ సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లిఖిత పూర్వకంగా ఇచ్చిన హామీలు పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం, రుణమాఫీ చట్టం, విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించడం తదితర హామీలను నెరవేర్చకపోవడం విడ్డూరంగా ఉంద న్నారు. గత దశాబ్ద కాలంలో బీజేపీ పాలన వల్ల దేశంలో పేదరికం పెరిగిపోయిందని, నిరుద్యోగం, అధిక ధరలు అధికమయ్యాయని అన్నారు. వ్యవసాయాన్ని ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేయడానికి నరేంద్ర మోడీ కంకణం కట్టుకున్నారని ఎద్దేవాజేశారు. రైతులు, కార్మికులు ప్ర జలు ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలను పరిష్కరి ంచకుండా దారి మళ్లింపులో భాగంగా బలరాముడు ప్రతి ష్టాపన పేరుతో మభ్యపెడుతున్నారన్నారు. బీజేపీ పాలకులు మతాన్ని రాజకీయాలకు జోడించి హిందుత్వ నినాదాన్ని ముందుకు తీసుకు వెళ్ళటం ద్వారా మెజారిటీ హిందువుల ఓట్లు పొందటానికి చేస్తున్న కుతంత్రం అ న్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను తొలగించేంతవరకు రైతాంగ కార్మిక సమస్యలను పరిష్కరి ంచేంతవరకు పోరాటాలను తీవ్రతరం చేయాల్సిందిగా రైతులు, కార్మి కులు, ప్రజలను కోరారు. అనేక సంవత్సరాల పాటు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా మార్చి అమలు చేయటానికి పూనుకుంటున్న బీజేపీ కేంద్ర పాలకులను ఓడించడానికి ప్రజా వ్యతిరేక ఆర్థిక విధా నాలను తిప్పికొట్టడంలో కీలక పాత్ర పోషించాలని, కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తున్న కేంద్రబీజేపీ పాలకులను ఓడించడంలో భాగంగా ప్రజలను చైతన్యవంతం చేయటానికి జనవరి 26, ట్రాక్టర్ల వాహనాల ర్యాలీని, జిల్లా కేంద్రాలలో విజయవంతం చేయటానికి, ఫిబ్రవరి 16 గ్రామీణ బంద్‌ను విజయవంతం చేసేందుకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్య వేదిక ఇచ్చిన పిలుపులో భాగంగా బీజేపీ కేంద్ర పాలకులు అమలు చేస్తున్న రైతు -కార్మిక- ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ జనవరి 26న రాష్ట్ర రాష్ట్రవ్యాప్తంగా ట్రాక్టర్, వాహనాల ర్యాలీ, ఫిబ్రవరి 16న గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలని వాల్ పోస్టర్లు, కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేశారు. సమావేశంలో సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్లు వీవీ నరసింహ, నాగరాజు, ఆశన్న, ఖాసీం, పాంటన్న రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ చాటాలి

- తీలేరులో పాఠశాల అదనపు గది ప్రారంభంలో ఎమ్మెల్యే



మరికల్ : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభను చాటాలని ఎమ్మెల్యే పర్ణికారెడ్డి సూచించారు. బుధవారం మరికల్ మండలంలోని తీలేరు గ్రామంలో మన ఊరు మనబడి పథకం కింద నూతనంగా నిర్మాణం చేపట్టిన అదనపు గదులను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు లక్ష్యంతో చదువాలని అన్నారు. తీలేరు గ్రామ సర్పంచ్ కే .రేవతమ్మ మాట్లాడుతూ పాఠశాలను హైస్కూల్ గా మార్చాలని కోరారు. అదేవిధంగా పాఠశాలకు అదనపు గదులు మంజూరు చేయాలన్నారు. పాఠశాలకు ప్లే గ్రౌండ్, డిజిటల్ క్లాస్ రూమ్ , డైనింగ్ హాల్ మంజూరు చేయాలన్నారు.పాఠశాలల్లో సంవత్సరాల పాటుగా పనిచేస్తున్న స్వీపరును ప్రభుత్వ ఉద్యోగిగా గుర్తించాలని కోరారు. అందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ పాఠశాలలో సమస్యలను తీర్చేందుకు కృషి చేస్తానన్నారు. పాఠశాలకు ప్లే గ్రౌండ్ తదితర సమస్యలపై దశలవారీగా మంజూరుకు సహకరిస్తానన్నారు. అనంతరం సర్పంచ్ రేవతమ్మ ఆధ్వర్యంలో పేట ఎమ్మెల్యేను పూలమాల, శాలువాతో సన్మానించారు. అదేవిధంగా పాఠశాలలో భవనాలు చక్కగా నిర్మాణం చేయించిన మరికల్ మండల పంచాయతీరాజ్ ఏఈ వెంకటేష్ ను మరికల్ మండల ఆర్ఐ శ్రీశైలంను అభినందించారు. అనంతరం సర్పంచ్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే.ప్రశాంత్ కుమార్ రెడ్డి, డీఈఓ మహమ్మద్ అలీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనురాధ, నాయకులు కుమ్మరి రాజు, రాము, మాజీ ఎంపీటీసీ రవికుమార్, ప్రభాకర్, పటేల్ శ్రీరాములు, పటేల్ శ్రీనివాస్, మాజీఉప సర్పంచ్ బజరప్ప, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటిపన్ను వసూలు చేయాలి

- మండల అభివృద్ధి అధికారి రమణరావు



ఉండవల్లి : ఇంటిపన్ను వసూలు చేయాలని మండల అభివృద్ధి అధికారి రమణ రావు అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ కార్యదర్శులు నిర్దేశించిన ప్రకారం నూరు శాతం ఇంటి పన్ను వసూలు చేయాలని తెలిపారు. గ్రామాల్లోని చెత్త సేకరణ , పరిశుభ్రత, డ్రైనేజీలు , ఇంటి పన్ను వసూలు , నర్సరీల బాధ్యత , మొక్కల సంరక్షణ తదితర సమస్యల పరిష్కార బాధ్యత పంచాయతీ కార్యదర్శుల పైన ఉన్నదని అన్నారు. 2024 - 25 ఆర్థిక సంవత్సరంలో జీపీడీసీ యాక్షన్ ప్లాన్ తయారుచేసి ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ నెల 27 నాటికి పూర్తిచేయాలని కోరారు. ప్రతి గ్రామ పంచాయతీలు రెగ్యులర్గా చెత్త సేకరణ చేయాలని తడి, పొడి చెత్తను వేరు చేసి వర్మీ కంపోస్టు ఎరువులు తయారు చేయాలని సూచించారు. గ్రామపంచాయతీలోని నర్సరీలు నూరు శాతం జర్మనేషన్ రావాలని , కానీ ఎడల మళ్లీ విత్తనాలు విత్తి మొలకెత్తేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. బాలికల దినోత్సవ సందర్భంగా జిల్లా నుంచి చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులు హాజరయ్యారు ప్రతి మాసంలో రెండో మంగళవారం తప్పకుండా వీసీపీసీ కమిటీని ఏర్పాటు చేసి, గ్రామాల్లోని బడి ఈడు పిల్లలను బడికి పంపించేందుకు తల్లిదండ్రులు కృషి చేయాలని కోరారు. గ్రామాల్లోనూ బాల్య వివాహాలు జరగకుండా చర్యలు చిన్నపిల్లలు పనిలో లేకుండా చదువుకు పంపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారి అంజిరెడ్డి చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి రవి , పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు .

అవిశ్వాసం బలనిరూపణలో నెగ్గిన కాంగ్రెస్

- కోస్గి మున్సిపల్ చైర్మన్‌పై నెగ్గిన అవిశ్వాసం
- నూతన చైర్మన్‌గా బెజ్జు సంగీతకు అవకాశం



కోస్గి : బీఆర్ఎస్ పార్టీకి చెందిన కోస్గి మున్సిపల్ చైర్మన్ మేకల శిరీష పై చేపట్టిన అవిశ్వాసం బలనిరూపణను కాంగ్రెస్ పార్టీ గెలిచింది. ఎన్నికల అధికారి నారాయణపేట ఆర్డీఓ రామ్‌చందర్ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కార్యాలయంలో అవిశ్వాసం చేపట్టారు. మొత్తం 16 మంది కౌన్సి లర్లు ఉన్న మున్సిపాలిటీలో ఒకరు చనిపోగా, మరొకరు డిస్ క్వాలిఫై అ య్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కావడంతో బీ ఆర్ఎస్ పార్టీకి చెందిన ముగ్గురు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. నారా యణపేట జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు.. నారాయణపేట ఆర్డీఓ అవిశ్వా సానికి సంబంధించిన ప్రతిపాదనలను చేపట్టారు. 14 మంది సభ్యులకు గాను 11 మంది కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానానికి హాజరై చేతు లెత్తారు. దీంతో కోస్గి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ వశం అయింది. మున్సిపల్ చైర్మన్గా నాలుగు సంవత్సరాల పాటు కొనసాగిన మేకల శిరీష పదవి కోల్పోగా ఆమె స్థానంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన బెజ్జి సంగీతాను ఎంపిక చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. అవిశ్వాసం పూర్తయిన అనంతరం కార్యాలయానికి చేరుకున్న చైర్మన్ మేకల శిరీష తమపై పెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని సవాలు చేస్తూ హైకోర్టులో రిట్ పిటిషన్ వేశామని అనుమతించిన హైకోర్టు తదుపరి విచారణకు మూడువారాలు వాయిదా వేసిందని ఆర్డీఓకు విన్నవించారు. మాకుకోర్టు నుంచి ఎలాంటి కాపీ అందలేదని, నిబంధనల మేరకే అవి శ్వాసాన్ని చేపట్టామన్నారు. ఇందులో మున్సిపల్ కమిషనర్ శశిధర్ తదితరులు ఉన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని.. పరిశీలించిన ఎంపీపీ



గట్టు : మండలకేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజనాన్ని ఎంపీపీ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఇక్కడ చదువుకునే ప్రతి విద్యార్థి కూడా పేద విద్యార్థి అంతేకాకుండా తదితర గ్రామాల నుంచి వచ్చిన వారికి మూడు పూటలుగా మెనూ ప్రకారం వడ్డించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు ఎస్ రాము, రంగస్వామి,పెంచికలపాడు బసవరాజ్ , ఎస్ఓ గోపీలత తదితరుల పాల్గొన్నారు.

కారు బోల్తా.. వ్యక్తి దుర్మరణం



క్రిష్ణా : కారు బోల్తా పడి.. ప్రమాదవశాత్తు వ్యక్తి దుర్మరణం పాలైన ఘటన మండలంలోని రాష్ట్ర సరిహద్దు తెలంగాణ కర్ణాటక బార్డర్ చేగుంట గ్రామ సమీపంలో బుధవారం చోటుచేసుకుంది. చేగుంట గ్రామ సమీపంలో జాతీయ రహదార పక్కన ఉన్న విశ్వ జ్యోతి దాబా యజమాని రమేష్ మంగళవారం రాత్రి 11 గంటలకు దాబా మూసివేసి కర్ణాటక రాష్ట్ర సైదాపూర్ పట్టణం వైపు వెళ్తుండగా రాష్ట్ర సరిహద్దు తెలంగాణ కర్ణాటక బార్డర్ మలుపు వద్ద ప్రమాదవశాత్తు కారు అదుపుతప్పి బోల్తా పడడంతో రమేష్‌కి దెబ్బలు తగలడంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు.పోలీసులకు సమాచారం తెలవడంతో ప్రమాదా స్థలానికి చేరుకొని మృతిని దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కృష్ణ ఎస్సై విజయ్ భాస్కర్ తెలిపారు.

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి : ఎంపీపీ

- పదికి పది పాయింట్లు తెచ్చుకున్న విద్యార్థిలకి రూ.5016లు



గట్టు : విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎంపీపీ విజయ్‌కుమార్ అన్నారు.అంతర్జాతీయ బాలికల దినోత్సవం పురస్క రించుకొని బుధవారం కేజీబీవీ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ పాల్గొని మాట్లాడుతూ గట్టు మండలంకు సరియైన రవాణా సౌకర్యం లేకున్నా ఇక్కడికి వచ్చి విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మీ దృష్టిలో పెట్టుకొని వివిధ ప్రాంతాల నుంచి ఈ పాఠశాలలో చేరిన విద్యార్థులందరూ బాగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. పాఠశాలలోని పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు 10/10 పాయింట్లు సాధించాలని కోరారు అలా 10/10 పాయింట్లు సాధించిన ప్రతి విద్యార్థులకు రూ.5016/-నగదు పారితోషికం అందచేస్తానని వారిలో ఉత్సాహంనింపారు. అదేవిధంగా మీ గ్రామాలలోని మీయొక్క తల్లిదండ్రులకు ముఖ్యంగా లెట్రిన్ రూంలు కట్టించవలసిన బాధ్యత మీ పైనే ఉందని, మీ తల్లిదండ్రులకు అర్థమయ్యే విధంగా తెలియజేయాలని, అంతేకాకుండా మీ తల్లిదండ్రులకు ముఖ్యంగా చెడు అలవాట్లు ఉంటే వాటిని కూడా బంద్ చేయించే బాధ్యత మీతోనే సాధ్యమవుతుందని అన్నారు. మీరు చదువుకున్న పాఠశాలకు మీ ఊరికి మీ తల్లిదండ్రులకు ఒక మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు. పాఠశాలలో చదువుతున్న 45 మంది విద్యార్థులకు ప్యాడ్లు , పెన్ను ,పెన్సిల్, లబ్బర్ , స్కేలు తదితరవాటిని విద్యార్థులకు అందజేశారు. అనంతరం పాఠశాల ఎస్ఓ గోపీలత, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు ఎంపీపీకి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోని కేజీబీవీ ఎస్ఓ గోపిలత రాయపురం ఎంపీటీసీ రంగస్వామి , ఎస్ రాము, పెంచికల్ప అంగడి బసవరాజ్ , సింగల్ విండో డైరెక్టర్ గొర్లకం దొడ్డి తిమ్మప్ప , విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

బాలికలుచదువులో రాణించాలి : తహసీల్దార్

ఉండవల్లి : జాతీయ బాలికల దినోత్సవ సందర్భంగా బాలికలు చదువులో రాణిం చా లని, చదువుకుంటే అన్ని రంగాల్లో రాణిస్తారని ఉండవల్లి తహసీల్దార్ వెంకట్రావు అన్నారు. బుధవారం మండలంలోని బాలికల జాతీయ దినోత్సవం సందర్భంగా ప్రత్యే కంగా తల్లిదండ్రులకు కొన్ని సూచనలు సలహాలు చేశారు. బడి ఈడు పిల్లలను బడికి పంపించాలని, పనిలో ఉండకూడదని హెూటల్ , దుకాణాల్లో ,ఇండస్ట్రి యల్ , పశువులు, గొర్రెల కాప ర్లుగా బాలికలు ఉండకూడదని అన్నారు. అలా చేస్తే బాల కార్మికుల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాలికలు రాజకీయాల్లో సైతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వాలు బాలికల విద్య కోసం అనేక గురుకులాన్ని ప్రవేశపెట్టిందని, జీరో నుంచి అంగన్‌వాడీ సెంటర్లకు పంపించి పౌష్టికారంతో పాటు. ఆటల పాటలతో సదువులు సాగేందుకు ప్రభుత్వ అన్ని చర్యలు తీసుకుపోయిందని తెలిపారు. ఈ సందర్భంగా బాలికలకు శుభాకాంక్షలు తెలిపారు. తల్లిదండ్రులు బాలికల చదువులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు.

బియ్యం పట్టివేత



నారాయణపేటటౌన్ : నారాయణపేట మండలంలోని అప్పిరెడ్డిపల్లి గ్రామంలో ఆంజనే యులు తండ్రి హనుమంతు ఇం ట్లో అక్రమంగా పీడీఎస్ బియ్యం నిల్వ ఉంచినందుకు పక్కా సమా చారంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి 5 క్వింటాళ్ల బియ్యం పట్టుకొని పోలీస్ స్టేషన్లో అప్పగించారు. ఈ సందర్భంగా పేట రూరల్ ఎస్సై జయ ప్రద మాట్లాడుతూ అక్ర మంగా పీడీఎస్ బియ్యం ఇంట్లో నిల్వ ఉంచినందున ఆంజ నేయులుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడంజరుగుతుందని తెలిపారు.

కవాతు..

నారాయణపేటటౌన్ : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో అదనపు ఎస్పీ నాగేంద్రుడు ఆధ్వర్యంలో బుధవారం ఆర్ఐ శేఖర్ బాబు పరేడ్ కమాండర్‌గా సాయుధ పోలీస్ బలగాలు కవాతు ప్రదర్శన ప్రాక్టీసు నిర్వహించారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
నారాయణపేట
గురువారం | జనవరి 25, 2024 | www.navatelangana.com

ఢిల్లీ అధికార ప్రతినిధికి నాయకుల సన్మానం..

నవతెలంగాణ- వెల్దండ



వెల్దండ సర్పంచ్ ఎన్నం భూపతిరెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు సంజీవ్ యాదవ్, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, జియాగూడ జంగయ్య యాదవ్ తదితర నాయకులు బుధవారం ఢిల్లీ అధికార ప్రతినిధి మల్లురవిని , కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎనుముల తిరుపతిరెడ్డి లను కలిసి పూల మాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. మండల అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి..

- మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

నవ తెలంగాణ - వెల్దండ



వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామానికి చెందిన భోగరాజు శ్రీను వంగూర్ మండ లంలో బుదవారం జరిగిన రోడ్డు ప్రమాదం మృతి చెందాడు. మృతుని కుటుంబానికి కొట్ర గ్రామ నాయకులు జూలూరి బాలస్వామి , గ్రామ సేవా సమితి అధ్యక్షులు పోనుగోటి రవీందర్ రావు లు వేరువేరుగా ప్రమర్శించి రూ. 5 వేల చొప్పున. రూ.10 వేల నగదు , ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యం లో రూ. 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు

మద్యం అమ్మకాలపై నియంత్రణ ఏది..!

- అధిక ధరలకు మద్యం అమ్మకాలు
- విచ్చలవిడిగా కొనసాగుతున్న బెల్టు షాపులు
- మామూళ్ల మత్తులో ఎక్సైజ్ శాఖ సిబ్బంది

నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్

కల్వకుర్తి నియోజకవర్గంలో ఎక్సైజ్ శాఖ అధికారుల అవినీతి అక్రమాల కారణంగా మద్యం అమ్మకాలపై నియంత్రణ పూర్తిగా కొరవడింది. నియోజవర్గంలో మద్యం వ్యాపారులు నిబంధనలు తుంగలో తొక్కి విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు చేపడుతున్నప్పటికీ ఎక్సైజ్ శాఖ సిబ్బంది మాత్రం పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. నియోజవర్గంలో వెల్దండ, వంగూరు తదితర మండలాలలో మద్యం వ్యాపారులు ఎమ్మార్పీ ధరల కంటే అధికంగా విక్రయిస్తూ అందిన కాడికి దండుకుంటున్నారు. ఈ విషయం ఎక్సైజ్ శాఖ అధికారులకు తెలిసినప్పటికీ మామూళ్లకు ఆశపడి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. వంగూరు, వెల్దండ మండల కేంద్రాలలో ఉన్న మద్యం వ్యాపారులు మద్యం దుకాణాలలో ప్రతి మద్యం బాటిల్ పై ఐదు రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారని మద్యం బాబులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో బెల్టు షాపుల నిర్వాహకుల వద్ద అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తూ అందిన కాడికి దండుకుంటున్నారు. ఈ విషయంపై ఎక్సైజ్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ వారి నుంచి



ఎలాంటి స్పందన లేదని వివిధ గ్రామాల వ్యాపారాలు తెలిపారు. ఎక్సైజ్ శాఖకు

ఉమ్మడి జిల్లాలో ప్రతిరోజు ఏదో ఒకచోట వివిధ శాఖల అధికారులు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టు బడుతున్నప్పటికీ అవినీతి అధికారులలో మార్పు రావడం లేదు. దొరికితే దొంగ లేదంటే దొర అనే రీతిలో కొంతమంది లంచవతారులు అందిన కాడికి దండుకుంటున్నారు.

నెల నెల మామూళ్లు ముట్ట చెబుతున్నందున మమ్మల్ని ఎవరు ఏమి చేయలేరు అనే ధీమాలో మద్యం వ్యాపారులు ఉన్నారు. గత కొంతకాలంగా ఇదే తంతు కొనసాగుతుంది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో ప్రభుత్వ శాఖలలో విచ్చలవిడిగా అవినీతి పెరిగిపోయింది. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం అవినీతి అధికారులలో వణుకు మొదలైంది. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి అధిక ధరలకు మద్యం విక్రయాలు చేస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

-వివరణ కోసం ప్రయత్నిస్తే స్పందించని సీఐ

ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో పలు మండలాలలో అధిక ధరలకు మద్యం విక్రయాలు చేపడుతున్నారన్న అంశంపై ఎక్సైజ్ సీఐ ని ఫోన్ లో వివరణ కోరేందుకు ప్రయత్నిస్తే ఆయన స్పందించలేదు. కల్వకుర్తి సర్కిల్ పై జిల్లా అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

నేడు ఓటర్ అవగాహనపై ర్యాలీ

- నాగర్ కర్నూల్ ఆర్డీవో రామిరెడ్డి

కందనూలు : జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా గురువారం 25వ తేదీన ఉదయం 9 గంటలకు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఓటుహక్కు ప్రాముఖ్యత తెలియజేసే విధంగా ర్యాలీలు నిర్వహించి ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించనున్నట్లు నాగర్ కర్నూల్ ఆర్డీవో రాంరెడ్డి బుధవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు.25న ఉదయం 9 గంటలకు స్థానిక క్రీడా మైదానం నుంచి అంబేద్కర్‌చౌక్ మీదుగా ప్రభుత్వ జర్నల్ ఆసుపత్రి వరకు తిరిగి పాత కలెక్టరేట్ మీదగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆర్డీవో తెలిపారు. 14వ జాతీయ ఓటర్ దినోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్, అదనపు కలెక్టర్లు హాజరుకానున్నట్లు ఈ కార్యక్రమానికి విద్యార్థులు, యువతి యువకులు, యువ ఓటర్లు, ఎలక్ట్రానిక్ ప్రింట్ పాత్రికేయులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాగర్ కర్నూల్ ఆర్డీవో రాంరెడ్డి పత్రికా ప్రకటన ద్వారా కోరారు.

ఘనంగా డ్రైవర్స్ డే

కందనూలు : ఎండి ఆదేశాల మేరకు డ్రైవర్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగర్ కర్నూల్ డిపో మేనేజర్ టి దేవరాజు పాల్గొని నాగర్ కర్నూల్ లో ఉన్నటువంటి డిగ్రీ కాలేజ్ ,జూనియర్ కాలేజ్ విద్యార్థిని విద్యార్థులు ,ఆర్టీసీ సిబ్బంది నాగర్ కర్నూల్ డిపో నుండి నాగర్ కర్నూల్ బస్టాండ్ వరకు డ్రైవర్స్ డే జిందాబాద్ అనుకుంటూ స్లొగన్స్ చేస్తూ నాగర్ కర్నూల్ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. నాగర్ కర్నూల్ బస్టాండ్ లో డ్రైవర్లకు అందరికీ పుష్పాలు ఇచ్చి డ్రైవర్స్ డే శుభాకాంక్షలు తెలియజేస్తూ ,నాగర్ కర్నూల్ బస్టాండ్ లో పాటల ప్రోగ్రాం (సాంస్కృతిక కార్యక్రమాలు) నిర్వహించారు. . కార్యక్రమంలో నాగర్ కర్నూల్ డిపో అసిస్టెంట్ మేనేజర్ బాల సరస్వతి, బాల్ రెడ్డి , ఎం. రవికుమార్ ,సేఫ్టీ వార్డెన్ జి సత్తయ్య సురేష్ ,కుర్మయ్య రాములు వెంకటయ్య పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళా మృతి

కందనూలు : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల వద్ద మంగళవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ లక్ష్మి (25) మృతి చెందారు. మెడికల్ కళాశాల ఎదురుగా ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వారిని హైదరాబాద్-2 డిపోకు చెందిన ఆర్టీసీ అద్దె బస్సు బైకు ఢీ కొట్టిన విషయం విధితమే. ఘటనలో చెంచేటి తిరుమలేష్ అక్కడికక్కడే మృతిచెందగా తీవ్రంగా గాయపడిన ఆయన భార్య లక్ష్మిని గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందింది. ఈ ఘటనపై నాగర్ కర్నూల్ పోలీసులు ఎస్సై మహేందర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయాలి..

- ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి.



ఊరుకొండ : జడ్చర్ల నియోజకవర్గం ఊర్కొండ మండలం ఊర్కొండపేట శ్రీ అభయాంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు(జాతర) ఫిబ్రవరి 3 నుండి ప్రారంభం అవుతున్నాయని.. భక్తులు బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయాలని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి కోరారు.బుధవారం జడ్చర్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చేతుల మీదుగా బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. ఎమ్మెల్యే గారి వెంట మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, ఆలయ కార్యనిర్వహణాధికారి సత్య చంద్రా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

జాతర వాల్ పోస్టర్‌ను ఆవిష్కరణ

ఊరుకొండ పేట అభయాంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల వాల్పోస్టర్ ను ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించాలని ఊరుకొండ మండల అంజనేయ స్వామి భక్తులు డిమాండ్ చేస్తున్నారు. కొలిచిన వారి కోరికలు తీర్చి కొంగు బంగారంగా పేరుగాంచిన అభయుడి వద్దకు వేల సంఖ్యలో భక్తులు తరలిరావడం ఆనవాయితీ. స్వామివారి జాతర వాల్ పోస్టర్ను ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించేది పోయి.. స్వామివారిని ఇతర ప్రాంతాలకు తీసుకెళ్లి నట్లుగా జాతర వాల్ పోస్టర్ లను ఇతర ప్రాంతాలలో ఆవిష్కరించడం సరైంది కాదని .. ఆలయ కార్య నిర్వహణ అధికారి ఈ విషయాన్ని గుర్తించాలని ఆంజనేయ స్వామి భక్తులు కోరుతున్నారు.

నూతన గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ - మరికల్



మరికల్ గ్రామంలో ధర్మన్న కుంట ఆవరణలో నూతన గ్రామ పంచాయతీ కార్యాల యంను ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికారెడ్డి ప్రారంభించారు. గ్రామ పంచాయతీలో మొక్క నాటారు. అలాగే మరికల్ మండ లంలోని, పల్లె గడ్డ గ్రామంలో పంచాయతీ కార్యాలయం, మాధవరంలో మహిళా సమైక్య భవనం వద్ద మొక్కలు నాటారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీవో శ్రీని వాసులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస రావు, ఆర్ ఐ శ్రీశైలం, సర్పంచ్ కె గోవర్ధన్ ,ఉప సర్పంచ్ సీమ శివకుమార్ ఎంపీటీసీ సీమ గోపాల్, జిల్లా వైస్ చైర్పర్సన్ సురేఖ, ఎంపీటీసీ సుజాత, వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బీ.వీరన్న, సూర్య మోహన్, హరీష్ కుమార్, ట్రైసన్ రఘు ,చిన్నయ్య,రాఘవేందర్,గ్రామ సర్పంచ్ ఆంజనేయులు, ఉప సర్పంచ్, ఎంపీటీసీలు వార్డు సభ్యులు , కాంగ్రెస్ కార్యకర్తలు పల్లె గడ్డ, మాలే శ్రీరాములు,పాండు , వెంకట్ రాములు, మద్వార్ రఘుపతి రెడ్డి, భూపాల్ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి, రాములు, కే అంజనేయులు, కురువ దేవర్ ఇంటి కాటప్ప, భీమరాజు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, అధికారులు పాల్గొన్నారు.

బీహార్ మాజీ సీఎం 100వ శత జయంతి

నవ తెలంగాణ- వనపర్తి

వనపర్తి జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో భారతరత్న గ్రహీత బీహార్ మాజీ ముఖ్యమంత్రి 100వ పుట్టినరోజు వేడుకలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం, జిల్లా అధ్యక్షుడు అశ్విని రమేష్ ప్రధాన కార్యదర్శి సదుర్ల నాగరాజు పట్టణ అధ్యక్షుడు పూడూరు మోహన్ గౌరవాధ్యక్షుడు సదుర్ల రామస్వామి లేబర్ యూనియన్ అధ్యక్షులు సదుర్ల రమేష్ బాబు, సదుర్ల ఆనంద్, శ్రీనివాసులు, చింతకుంట ఆంజనేయులు, బాపానగల్ ఆంజనేయులు, సదుర్ల చిన్నయ్య, నారం దాస్, రఘు, సదుర్ల ఆనంద్, అశ్విని, చంద్రకుమార్, మహలంక,రఘు, అశ్విని, పవన్ ,సోనాల, గోవింద్ పాల్గొన్నారు.

జీవవైవిధ్యానికి నష్టం చేసే చర్యలను వెనక్కి తీసుకోవాలి

- హైకోర్టు కోసం అగ్రీకల్చర్ యూనివర్శిటీ భూములను కేటాయించడం అన్యాయం
- పాలమూరు యూనివర్సిటీ ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు మహేష్



నవతెలంగాణ -మహబూబ్ నగర్

హైకోర్టు కోసం అగ్రికల్చర్ యూనివర్శిటీ భూములను కేటాయించడం అన్యాయమని, భవిష్యత్ పరిశోధనలకు, జీవవైవిధ్యానికి నష్టం చేసే చర్యలను వెనక్కి తీసుకోవాలని పాలమూరు యూనివర్సిటీ ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు మహేష్ అన్నారు. పాలమూరు యూనివర్సిటీ ముందు నిరసన కార్యక్రమం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర హైకోర్టు నిర్మాణానికి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్శిటీ భూములను 100 ఏకరాలు కేటాయించడం అన్యాయమన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రంగానికి భవిష్యత్ పరిశోధనలు, నూతన ఆవిష్కరణలకు ఈ నిర్ణయం చెంపపెట్టులాంటిదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యూనివర్శిటీని సంప్రదించకుండా 100 ఎకరాలు ఉద్యానవన యూనివర్శిటీ 43.6 ఏకరాలు,57.4 ఏకరాలు వ్యవసాయ యూనివర్శిటీ భూములను హైకోర్టు నిర్మాణానికి అగమేఘాలపై నిర్ణయం తీసుకోని జీ.వో.నెం 55 తీసుకుని వచ్చారని దీని వల్లన యూనివర్శిటీ లో ఉన్న 400 రకాల వృక్ష జాతులు 80 రకాల పక్షుల జాతులు 350 అరుదైన జాతులు అంతరించి జీవవైవిధ్యం నష్టపోయ్యే అవకాశముందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో నూతన విత్తన అభివృద్ధి, వంగడాలు అభివృద్ధి, వ్యవసాయంలో నూతన సంస్కరణలు అమలుకు వేలాది ఎకరాల భూమి అవసరమని, ఆ భూములను యూనివర్శిటీ కి ఉంచి హైకోర్టు కోసం వేరే ప్రాంతానికి తరలించాలని కోరారు. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు మద్దతుగా ఆందోళనలు ప్రత్యక్షంగా ఆందోళనలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు,భరత్,ప్రశాంత్ .నాయకులు అంజి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుదాం : సీపీఐ(ఎం)

నవతెలంగాణ - నారాయణపేటటౌన్

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుదాం, జనవరి 26న జిల్లా కేంద్రాల్లో ట్రాక్టర్, వాహన ర్యాలీలు,ఫిబ్రవరి 16న గ్రామీణ బంద్, సమ్మెను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ. వెంకట్రాంరెడ్డి, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి బీ.రాము, సీపీఐ జిల్లా కార్యదర్శి కొండన్న కోరారు. బుధవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కళాభవన్ లో సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్.కె.ఎం) కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం(ఏఐపికేఎస్) జిల్లా కార్యదర్శి యాదగిరి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా వారు హాజరై మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు,కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా జనవరి 26న జిల్లా కేంద్రాల్లో ట్రాక్టర్, వాహనాల ర్యాలీలు, ఫిబ్రవరి 16న గ్రామీణ బంద్,సమ్మెను జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కెఎం), కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీలు పిలుపునిచ్చాయని, గత పది సంవత్సరాలుగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం దేశంలో అనుసరిస్తున్న ఆర్థిక, మతతత్వ విధానాల ఫలితంగా ప్రజల ఎజీవనాదాయం పడిపోయి పేదల సంఖ్య పెరిగిపోతున్నదని, "ఆక్స్ఫాం" నివేదిక ప్రకారం దేశంలో 80 కోట్ల మంది దారిద్ర్యరేఖకు దిగువన మగ్గిపోతున్నారన్నారు. 2024 ఏప్రిల్లో రాబోతున్న పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కేంద్ర మోడీ ప్రభుత్వం తిరిగి రాయితీలను ప్రకటిస్తూ ప్రజలను మోసం చేసే ప్రయత్నాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. చారిత్రాత్మకమైన రైతాంగ పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం 3 వ్యవసాయ చట్టాలను ఉపసంహరిస్తూ రైతులకు రాతపూర్వకంగా హామీలు ఇచ్చిందని,ఈ కాలంలో వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. వ్యవసాయరంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు దొడ్డిదారిన ప్రయత్నిస్తున్నదని, సహకార రంగాన్ని నిర్వీర్యం చేసి కార్పొరేట్ శక్తులు ఈ రంగంలో చొరబడేందుకు అవకాశం కల్పిస్తున్నదని, రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆందోళన సందర్భంగా చనిపోయిన 750 మంది రైతులకు పరిహారం చెల్లిస్తానన్న హామీని నిలబెట్టుకోలేదని వాపోయారు. ఉపా చట్టం (చట్ట వ్యతిరేక కార్యకలపాలు) పేరుతో రైతు నాయకులపై అక్రమ కేసులు బనాయించి జైళ్ళలో పెడుతున్నదని



ఆరోపించారు. వామపక్షాల ఒత్తిడి వల్ల వచ్చిన ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చేందుకు పూనుకుంటున్నదని అన్నారు. బడ్జెట్లో క్రమంగా నిధులు తగ్గిస్తూ వస్తున్నదని, రైతులకు కనీస మద్దతు ధర ఆశాస్త్రీయంగా ప్రకటించినప్పటికీ, వాటిని కూడా అమలు చేయడం లేదని అన్నారు. వ్యవసాయ ఉత్పత్తులను తగ్గించి ఏటా నాలుగు లక్షల కోట్ల విలువగల నూనెలు, పప్పులు తదితర పంటలను దిగుమతులు చేస్తున్నారన్నారు. కార్పొరేట్లకు మరిన్ని లాభన చేకూర్చేందుకు మోడీ ప్రభుత్వం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నదని అన్నారు. బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా జనవరి 26న జిల్లా కేంద్రాలలో జరిగే ట్రాక్టర్ వాహన ర్యాలీలు, ఫిబ్రవరి 16న గ్రామీణ బందును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సీపీఐ (ఎంఎల్)మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కె.కాశీనాథ్,మాస్ లైన్ టౌన్ కార్యదర్శి కెంచె నారాయణ,అరుణోదయ జిల్లా అధ్యక్షుడు రాములు,వ్యవసాయ కార్మిక సంఘం(ఏఐపికే) జిల్లా కార్యదర్శి ప్రశాంత్, ఐఎఫ్ టీయూ జిల్లా కార్యదర్శి బీ. నరసింహ, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బలరాం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బాలప్ప, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హాజీ, వెంకట్ రాములు, ఉన్నారు రైతు సంఘం మండల అధ్యక్షుడు నారాయణ,రైతు సంఘం(ఏఐకేఎస్) నాయకులు దస్తప్ప,పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు సాయికుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి, అరుణోదయ జిల్లా నాయకులు మల్లేష్, డివైఎఫ్ఐ నాయకులు మమ్మద్ అలీ,పివైఎల్ జిల్లా నాయకులు నరసింహ తో పాటు తదిదారులు పాల్గొన్నారు.

'సర్పంచుల పదవి కాలం ఆరు నెలలు పొడిగించాలి'



నవతెలంగాణ- పాన్‌గల్

మండలం గ్రామ సర్పంచులు గ్రామాల్లో పని చేసిన బిల్లులు చెల్లించాలని గ్రామ పంచాయతీకి రావాల్సిన నిధులు కేటాయించాలని ఆరు నెల్లు పాటు పదవి కాలం పొడిగించాలని కోరుతూ ఉన్న సర్పంచులు ఏకగ్రీవంగా తీర్మానం చేసి సమదింత అధికారులను వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు గోపాల్ రెడ్డి, కార్యదర్శి వెంకట యాదవ్ సర్పంచ్ సంఘం గౌరవ అధ్యక్షులుఎం బాల్యా నాయక్ కులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సర్పం చులపై కనికారం చూపి ఆరు నెలలు పొడగించాలని కోరారు. కరోనా కాలంలో రెండు సంవత్సరాలు పాటు ప్రజలకు ఎలాంటి పనులు చేయలేదన్నారు. 9 నెలలు పాటు చెక్ పవర్ ఇవ్వలేదన్నారు. రెండు సంవత్సరాల నుండి వారికి రావలసిన నిధులు రాలేదు. చేసిన పనికి లక్షల నుంచి 50 లక్షల వరకు పెండింగ్ బిల్లులు రావాలి వాటిని ప్రభుత్వం మంజూరు చేసి ఆరు నెలలు పదవి బాధ్యతను పొడిగించాలన్నారు. మండల సభ్య సమావేశంలో సర్పంచులు తీర్మానం చేసి ఎంపీపీ ఎంపీడీవోకిఅందజేశారు.మండల సభా సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేయాలని సర్పంచులు అధికారులను కోరారు. ఈ కార్యక్ర మంలో వివిధ గ్రామాల సర్పంచులు ,ఎంపీటీసీలు అధికారులు తదితరులు పాల్గొన్నారు

నేటి సమావేశానికి హాజరు కావాలి

ఆత్మకూరు : నేటి హైదరాబాదులోని ఎల్బి స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ మల్లికార్జున ఖర్గే ఆధ్వర్యంలో మధ్యాహ్నం 12 గంటలకు జరుగు పార్లమెంటు ఎన్నికల సన్నహక సమావేశానికి బూత్ స్థాయి ఏజెంట్లు అందరూ హాజరుకావాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారాయణపేట జిల్లా అధ్యక్షులు కే ప్రశాంత్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ పీసీసీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి ఏనమల రేవంత్ రెడ్డి మరియు తెలంగాణ ఏఐసీసీ తెలంగాణ ఇన్చార్జి దీప్ దాస్ మున్సి, హాజరవుతున్నారు. ఇట్టి సమావేశంలో కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయ నున్నారు. వివిధ మక్తల్, నారాయణపేట ,కొడంగల్, నియోజకవర్గం బూత్ స్థాయి ఏజెంట్‌లు, సమావేశానికి హాజరై ,విజయవంతం చేయాలని కోరారు.

కళాశాలల్లో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయాలి

- అదనపు కలెక్టర్ రెవెన్యూ అశోక్ కుమార్



నవతెలంగాణ - నారాయణపేట టౌన్

జిల్లాలోని అన్ని జూనియర్, డిగ్రీ కళాశాలలో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అశోక్ కుమార్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లోని ప్రజావాణి గదిలో మాదకద్రవ్యాల నిషేధం(యాంటీ నార్కోటిక్)పై ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతు జిల్లాలో గంజాయి సాగు జరగకుండా వ్యవసాయ శాఖ అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గంజాయి సాగు, సరఫరా కు సంబంధించి జిల్లాలోని మక్తల్ , మద్దూర్ పోలీస్ స్టేషన్ల లో రెండు కేసులు నమోదు అయ్యాయని, ఇకపై జిల్లా లో మరెక్కడా ఇలాంటి కేసులు నమోదు కావడానికి వీలు లేకుండా రెవెన్యూ, వ్యవసాయ శాఖ, ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లాలో గంజాయి సాగును పూర్తిగా నిషేధించాలన్నారు. ఈ సమావేశంలో డిఎస్పీ వెంకటేశ్వర్లు మాట్లాడుతు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రాన్ని డ్రగ్ ఫ్రీ తెలంగాణ గా మార్చాలని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారని తెలిపారు. అందుకోసం రాష్ట్రస్థాయిలో యాంటీ నార్కోటిక్ విభాగాన్ని ఏర్పాటు చేసి రాష్ట్ర స్థాయిలో డిఐజి, జిల్లా స్థాయిలో పోలీస్ ఉన్నతాధికారులను ప్రత్యేకంగా నియమించిందని తెలిపారు. మన జిల్లాలో గంజాయి సాగు లేదు అని చెప్పడానికి వీలు లేదని, మక్తల్, మద్దూర్ పోలీస్ స్టేషన్ల లో గంజాయి పట్టివేతకు సంబంధించి కేసులు నమోదైన విషయాన్ని డిఎస్పీ గుర్తు చేశారు. వ్యవసాయ, రెవిన్యూ ,ఎక్సైజ్, పోలీసు శాఖలు సంయుక్తంగా పనిచేసి జిల్లాలో గంజాయి సాగును నిరోధించాలన్నారు. జిల్లాలోని అన్ని జూనియర్ డిగ్రీ కళాశాలలో యాంటి డ్రగ్ కమిటీలు ఏర్పాటుచేసి ఆయా కమిటీల నేతృత్వంలో మాదకద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని మక్తల్ జూనియర్ డిగ్రీ కళాశాలలో నాలుగు యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేశారని, మిగతా అన్ని జూనియర్, డిగ్రీ కళాశాలలో కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఇకపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన యాంటీ నార్కోటిక్ సమన్వయ సమావేశాలు జరుగుతాయని, అధికారులు మాదకద్రవ్యాల నిషేధంపై క్షేత్రస్థాయిలో నిఘా పెట్టాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఐఈఓ, జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు

గృహిణి వైష్ణవి ఆత్మహత్య కేసులో కొత్తకోణం

- భర్త,అత్త,మామ,మరిది వేధింపుల కారణం
- పోలీసులకు వైష్ణవి తల్లిదండ్రులు ఫిర్యాదు

నవతెలంగాణ కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నిన్న ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న గృహిణి వైష్ణవి (26) మృతి ముమ్మాటికి భర్త అత్త మామ మరిది వేధింపులే కారణమని వైష్ణవి తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తు మిడియా ముందు కంటతడి పెట్టారు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. వైష్ణవికి సాఫ్ట్‌వేర్ లో ఈ మద్యనే జాబ్ వచ్చిందని జాబ్ చేయనివ్వలేదన్నారు. కొత్త కారు కావాలని పలుమార్లు అదనపు కట్నం కోసం వేధించడం వల్ల తన కూతురు మానసికంగా కృంగిపోయిందన్నారు. మాకు చెప్పుకోలేక ఆత్మహత్య చేసుకుందని మీడియా ఎదుట వైష్ణవి తల్లిదండ్రులు తెలిపారు. ఈ విషయంపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై మహేందర్ తెలిపారు.

క్రీడాకారులకు అభినందన

నవ తెలంగాణ -ఆత్మకురు



ఆత్మకురు,అమర చింత పట్టణంలో బుధవారం నర్వ మండలం లోని ఎల్లంపల్లి గ్రామంలో కబ్బడ్డి పోటీలలో నిర్వహించారు. అమర చింత పట్టణానికి చెందిన క్రీడాకారులు ద్వితీయ బహుమతిని అందించారు. ఈ సందర్భంగా బుధవారం పిసిసి చైర్మన్ కే నాగరాజ్ గౌడ్ ఆయన నివాసంలో క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. కబడ్డీ లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ నాయకులు ప్రకాష్, టాకి ఆంజనేయులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు, తదితరులు పాల్గొన్నారు.